# మానేరు జనత ®

తెలుగు దినపత్రిక | ఇది జనం గొంతుక

21.2.2026 శనివారం Saturday | సంపుటి (Volume): 10 సంచిక (Issue) : 303 | పేజీలు : 8 Pages : 8 | వెల : 2 | Published from : Karimnagar



సమస్య ఏదైనా
జనం కోసం జనతా..
ఇదే మా ఆహ్వానం
ప్రజలు, ప్రభుత్వానికి మధ్య వారధి మీడియా
ప్రజా సమస్యలను వెలికితీసి..
వాటి పరిష్కారానికి పునాది వేసేది మీడియా
మీ సమస్య ఏదైనా మీ తరుపున నిలబడి
అటు అధికారులను గానీ,ఇటు రాజకీయ నాయకులను గానీ
నిలదీస్తూ, నిజాన్ని నిగ్గు తేలుస్తుంది జనతా..
రండి..మీ కలాన్ని కదపండి..
మీ గళాన్ని వినిపించండి.
అందరం కలిసికట్టుగా..
"జనతా"తో కలిసి ప్రజా సమస్యలపై పోరాడుదాం..!!
మొక్కవోని దీక్షతో పని చేద్దాం.. తగ్గేదేల్..!
జనం కోసం "జనతా"..

సంప్రదించాల్సిన మొబైల్ నంబర్.. 7989867251
- ఎడిటర్


## సూపర్ 8 కోసం టీం ఇండియా భారీ మార్పులు!



7

# సాంకేతిక విప్లవంలో ఏఐ అంకం

## మానవ మేధస్సుకు సవాల్ విసిరేలా ఏఐ



**ఏఐలో భారత్ గ్లోబల్ లీడర్‌గా ఎదగాలి**

**హైదరాబాద్‌లో వార్ రూమ్ ఏర్పాటుకు సిద్ధం**

**ఏఐ రంగంలో అవకాశాలు అందిపుచ్చుకోవాలి**

**ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్-2026లో సీఎం రేవంత్‌రెడ్డి**

**జనతా న్యూస్, న్యూఢిల్లీ :** గతంలో పారిశ్రామిక విప్లవం వచ్చింది. ఇప్పుడు సాఫ్ట్‌వేర్ విప్లవం నడుస్తోందని, అందులో భాగమే ఏఐ విప్లవమని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఈ రంగంలో భారత్ గ్లోబల్ లీడర్‌గా ఎదగాలి. ఏఐ అభివృద్ధి కోసం ప్రత్యేకమైన వార్ రూమ్ ఏర్పాటు చేయాలన్నారు.. ఏఐ వార్ రూమ్ కోసం హైదరాబాద్ ఎంతో అనువైన ప్రదేశం. హైదరాబాద్‌లో ఏఐ వర్శిటీని ఇప్పటికే సకల వసతులతో ఏర్పాటు చేశామని అన్నారు. ఢిల్లీలో నిర్వహించిన ఏఐ సమ్మిట్‌లో సీఎం రేవంత్‌రెడ్డి శుక్రవారం పాల్గొని ప్రసంగించారు. మానవ చరిత్రలో అగ్ని, చక్రం, వ్యవసాయం, విద్యుత్, ఇంటర్నెట్ వంటి ఆవిష్కరణలు ప్రపంచాన్ని

మిగతా 2 లో



# భారత్ కోసం ఏఐని అభివృద్ధి చేయాలి

**మాతృభాషలో ఉన్నత విద్యకు వినియోగించాలి**

**ఏఐకు గ్లోబల్ హబ్ భారత్ ఎదగాలి**

**16 మంది ఏఐ, డీప్క్, స్టార్టప్ సీఈఓలకు ప్రధాని పిలుపు**

**సీఈఓలతో ఏడు ద్వైపాక్షిక సమావేశాల్లో పాల్గొన్న మోడీ**

**ఏఐకు అనుకూలంగా భారత్ ఉందంటూ సీఈఓల ప్రశంసలు**

ఏఐ సాంకేతికతను భారతదేశ అవసరాలకు తగినట్లుగా అభివృద్ధి చేయాలని, వ్యవసాయం, పర్యావరణ పరిరక్షణ, మాతృభాషలో ఉన్నత విద్య ప్రోత్సాహం వంటి రంగాల్లో దాన్ని ఉపయోగించాలని ఏఐ, డీప్క్, స్టార్టప్ సీఈఓలకు ప్రధాని నరేంద్రమోడీ పిలుపునిచ్చారు. శుక్రవారమిక్కడ 16 మంది ఏఐ, డీప్టాక్, స్టార్టప్ సీఈఓ లు, ఫౌండర్లతో రౌండ్ టేబుల్ సమావేశంలో ఆయన ప్రదర్శించారు. వ్యవసాయం, పర్యావరణ పరిరక్షణ, పాల్గొన్నారు. తమ ఆలోచనలు, పనులను సీఈఓలు, ఫౌం మాతృభాషలో ఉన్నత విద్య ప్రోత్సాహం వంటి రంగాల్లో ఏఐసాంకేతికతను ఎలా ఉపయోగించవచ్చో చర్చించారు. భారతదేశ ఏఐ ఎకోసిస్టమ్ చురుగ్గా, మద్దతు ఇచ్చేలా ఉంద ని స్టార్టప్ సీఈఓలు ప్రశంసించారు.

4




## ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్ వద్ద అనూహ్య ఘటన

**చొక్కాలు విప్పి వీరంగం సృష్టించిన కాంగ్రెస్ కార్యకర్తలు**

**దేశప్రతిష్టను దిగజార్చే చర్య అన్న బీజేపీ**

4



## డిజిటల్ గవర్నెన్స్‌లో రోల్ మోడల్‌గా తెలంగాణ

**తెలంగాణ రైజింగ్'లో ట్రాన్స్ ఫార్మేషన్ టూల్ గా టెక్నాలజీ**

**కటింగ్ ఎడ్జ్ టెక్నాలజీ స్ సామాన్యుడికి చేరువ చేయాలన్న తపన**

**ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్ 2026' చర్చా కార్యక్రమంలో మంత్రి శ్రీధర్ బాబు**

## సీఎం కప్ - 2025 సెకండ్ ఎడిషన్ ప్రారంభం

**గచ్చిబౌలి స్టేడియంలో ప్రారంభించిన మంత్రి శ్రీహరి**

**క్రీడాకారులను ప్రోత్సహించే లక్ష్యంతో సాగుతున్నామని వెల్లడి**


2



## ఏలియన్స్ గుట్టు బయటపెడతాం

**వాటికి సంబంధించిన ఫైళ్లను వెల్లడిస్తాం**

**అమెరికా అధ్యక్షుడు ట్రంప్ వెల్లడి**



అమెరికాలో 'ఏలియన్స్, యూఎఫ్ఓ లకు సంబంధించిన ప్రభుత్వ ఫైళ్లను విడుదల చేసే ప్రక్రియను ప్రారంభించాలని ఆ దేశ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆదేశించారు. గ్రహాంతరవాసులు, గుర్తుతెలియని ఎగిరే వస్తువులకు సంబంధించిన రహస్య ఫైళ్లను గుర్తించి.. వాటిని బహిర్గతం చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. ట్రంప్ తీసుకున్న ఈ సంచలన నిర్ణయంతో గ్రహాంతర వాసుల ఉనికిపై దశాబ్ద కాలంగా సాగుతున్న అమెరికన్ల ఉత్కంఠకు తెరపడనుంది.



## అన్నదాతల సమస్యలు పరిష్కరించడంలో ఘోరంగా విఫలం

### దేవాదుల మోటర్లు ఎందుకు ఆగిపోయాయి

**పంటల ఎండుతున్నా ఎందుకు పట్టించుకోరు**

**ఏపీకి నీళ్లు వదిలేందుకే బంద్ చేశారని ఆరోపణ**

**రైతుభరోసాపై ఇంకా తాత్సారం ఎందుకు**

**దేవాదుల పంప్‌హౌజ్ వద్ద మీడియాతో హరీష్ రావు**

అన్నదాతల సమస్యలు పరిష్కరించడంలో రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు సంచలన వ్యాఖ్యలు చేశారు. దేవాదుల ప్రాజెక్టు ఆయకట్టు రైతులకు నీరు ఇవ్వడంలో ప్రభుత్వం విఫలమైందని ధ్వజమెత్తారు. రైతులపై పగబట్టారా..? అంటూ ఫైర్ అయ్యారు. కనీసం కాలువలు కూడా తవ్వలేకపోయారని మండిపడ్డారు. వరంగల్ జిల్లాలో హరీశ్‌రావు శుక్రవారం పర్యటించారు.

వివరాలు 3 లో..

## ఆయిల్‌పామ్‌తో తెలంగాణ రైతాంగానికి మహర్దశ



**ఈ ఏడాది 1.25 లక్షల ఎకరాల్లో సాగుకు రూ.456 కోట్లు కేటాయింపు**

**పామాయిల్ ఉత్పత్తిలో స్వయం సమృద్ధి సాధించాలి**

**దేశవ్యాప్తంగా 70 లక్షల ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగు చేయాలి**

**కామారెడ్డి జిల్లాలో మెగా ఆయిల్ పామ్ ప్లాంటేషన్‌లో మంత్రి తుమ్మల**

2

## బెంగాల్ సర్ ప్రక్రియ ప్రహసనం

**పరస్పర విమర్శలు సాగడంపై దురదృష్టకరం**

**వివాదాల పరిష్కారానికి అధికారుల నియామకం**

**హైకోర్టుకు ఓటర్ల జాబితాల సవరణ పక్రియ పర్యవేక్షణ**

**సుప్రీంకోర్టు ధర్మాసనం సంచలన నిర్ణయం**

.. వివరాలు 2లో

# ఆయిల్ పామ్ సాగుతో తెలంగాణ రైతాంగానికి మహర్దశ

**ఈ ఏడాది 1.25 లక్షల ఎకరాల్లో సాగుకు రూ.456 కోట్లు కేటాయింపు**

**పామాయిల్ ఉత్పత్తిలో స్వయం సమృద్ధి సాధించాలి**

**దేశవ్యాప్తంగా 70 లక్షల ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగు చేయాలి**

**కామారెడ్డి జిల్లాలో మెగా ఆయిల్ పామ్ ప్లాంటేషన్ లో మంత్రి తుమ్మల**



**కామారెడ్డి, ఫిబ్రవరి 20 :** తెలంగాణ రాష్ట్రంలో ఆయిల్ పామ్ సాగుతో రైతాంగానికి మహర్దశ పట్టనుందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆశాభావం వ్యక్తం చేశారు. శుక్రవారం కామారెడ్డి జిల్లా పాల్వంచ మండలం పాల్వంచమర్రి గ్రామంలో ఉద్యాన ,పట్టు పరిశ్రమ శాఖతో పాటు హిందుస్థాన్ యూనిలీవర్ లిమిటెడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా ఆయిల్ పామ్ ప్లాంటేషన్ కార్యక్రమంలో మంత్రి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రైతు సింగిరెడ్డి బలరాం ఆరున్నర ఎకరాల వ్యవసాయ క్షేత్రంలో ఆయిల్ పామ్ మొక్కలు నాటిన అనంతరం మంత్రి మాట్లాడుతూ, సంప్రదాయ పంటలతో నష్టాలు ఎదుర్కొంటున్న రైతులకు ఆయిల్ పామ్ సాగు దీర్ఘకాలిక లాభాలను అందిస్తుందని తెలిపారు. పామాయిల్ ఉత్పత్తిలో స్వయం సమృద్ధి సాధించాలంటే దేశవ్యాప్తంగా సుమారు 70 లక్షల ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగు చేపట్టాల్సిన అవసరం ఉందని, ఈ పంట రైతుల కుటుంబాలను ఆర్థికంగా బలపరుస్తుందని పేర్కొన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో 2.88 లక్షల ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగు ఉన్నదని, ప్రజా ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి ఇప్పటివరకు 32,923 మంది రైతులు 1,05,455 ఎకరాల్లో ఈ పంట సాగును చేపట్టారని తెలిపారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 1.25 లక్షల ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగును విస్తరించేందుకు రూ.456 కోట్లు కేటాయించినట్లు వెల్లడించారు. రాష్ట్రంలో ఆయిల్ ఫెడ్ ఆధ్వర్యంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో రెండు ప్రాసెసింగ్ మిల్లులు పనిచేస్తుండగా, సిద్దిపేట జిల్లా నర్మేట్టలో నిర్మాణం పూర్తయిన ఫ్యాక్టరీ త్వరలో అందుబాటులోకి రానుందని మంత్రి చెప్పారు. ఆయిల్ పామ్ సాగులో అంతర పంటలను సాగు చేస్తూ రైతులు అధిక లాభాలు పొందే అవకాశం ఉందని తెలిపారు. ఈ పంట నాలుగు సంవత్సరాల్లో దిగుబడిని ఇవ్వడం ప్రారంభించి 30 నుంచి 40 సంవత్సరాల పాటు ఆదాయం అందిస్తుందని పేర్కొన్నారు. అంతేకాకుండా అంతరపంటల ద్వారా కూడా అధిక లాభాలను పొందే అవకాశాలు ఉన్నాయన్నారు. ఆయిల్ పామ్ సాగు చేపట్టాలనుకునే రైతులకు ఆయిల్ పామ్ మొక్కలు, ఎరువులు, డ్రిప్ సౌకర్యాలను ప్రభుత్వం రాయితీ మీద అందిస్తుందని, రైతుకు ఎకరాకు రూ.51,000 సబ్సిడీ రూపంలో అందచేయడం జరుగుతున్నదని, అందుబాటులో ఉన్న ఈ అవకాశాలను వినియోగించుకుని రైతులు పెద్దఎత్తున ఆయిల్ పామ్ సాగును చేపట్టాలని మంత్రి సూచించారు. కామారెడ్డి జిల్లాలో 20 వేల ఎకరాలకు పైగా ఆయిల్ పామ్ సాగును విస్తరించేందుకు రైతులు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ పంట ద్వారా ఎకరానికి సంవత్సరానికి రూ.2 లక్షల వరకు ఆదాయం పొందే అవకాశముందని, మార్కెట్ సమస్యలు లేకుండా సాగు చేయగల పంట ఇదేనని పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వ వ్యవసాయ సలహాదారు, బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఖమ్మం, కొత్తగూడెం జిల్లాల మాదిరిగా కామారెడ్డి జిల్లా కూడా ఆయిల్ పామ్ సాగులో ముందంజలో నిలవాలని సూచించారు. హిందుస్థాన్ యూనిలీవర్ ప్రతినిధి వరుణ్ మెహత మాట్లాడుతూ కంపెనీ తరపున సాగు, మార్కెటింగ్‌కు పూర్తి సహకారం అందిస్తున్నామని తెలిపారు. డ్రిప్ సౌకర్యానికి అదనంగా కంపెనీ ద్వారా రూ.5,000 ప్రోత్సాహకంగా ఇస్తున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఉద్యానశాఖ డైరెక్టర్ యాస్మిన్ బాషా, జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర, అదనపు కలెక్టర్ మదన్ మోహన్, ఉద్యాన శాఖ అదనపు డైరెక్టర్ సరోజిని, జిల్లా గ్రంథాలయ చైర్మన్ చంద్రకాంత్ రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి మోహన్ రెడ్డి, జిల్లా ఉద్యాన అధికారి జ్యోతి, మున్సిపల్ చైర్‌పర్సన్, సర్పంచ్ శేకర్ తదితరులు పాల్గొన్నారు. హిందుస్థాన్ యూనిలీవర్ లిమిటెడ్ ప్రతినిధులు వి÷-లలెం యూజెన్, యోగేష్ మిశ్రా, విపుల్ పాటిల్, వరుణ్ మెహత, సుందర్ మహాజన్, రతీష్ మాత్యు, విజయ రంగస్వామి కూడా హాజరయ్యారు.

# సీఎం కప్ - 2025 సెకండ్ ఎడిషన్ ప్రారంభం

**గచ్చిబౌలి స్టేడియంలో ప్రారంభించిన మంత్రి శ్రీహరి**

**క్రీడాకారులను ప్రోత్సహించే లక్ష్యంతో సాగుతున్నామని వెల్లడి**

**హైదరాబాద్,ఫిబ్రవరి 20 :** సీఎం కప్ - 2025 సెకండ్ ఎడిషన్ అట్టహాసంగా ప్రారంభంఅయ్యింది. మంత్రి వాకిటి శ్రీహరి, రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనారెడ్డి, స్పోర్ట్స్ అథారిటీ ఎండి సోనీ బాలాదేవి, క్రీడా శాఖ అధికారులు ప్రారంభ కార్యక్రమానికి హాజరయ్యారు. తెలంగాణలోని 33 జిల్లాల నుంచి వివిధ స్కూల్స్, కాలేజీల నుంచి వచ్చిన విద్యార్థుల మార్చ్ తో మంత్రి వాకిటి శ్రీహరి గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా లేజర్ షో, శివమణి ప్రదర్శన ఆకట్టుకున్నాయి. సీఎం కప్ 2025 సెకండ్ ఎడిషన్ ను ప్రారంభిస్తున్నట్లు మంత్రి వాకిటి శ్రీహరి ప్రకటించారు. రాష్టాన్ని క్రీడల్లో అగ్రగామిగా నిలపాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పోర్ట్స్ పాలసీని తీసుకొచ్చారన్నారు. ఆటల్లో క్రమశిక్షణ ఉంటేనే విజయం సాధ్యం అన్నారు. అంతర్జాతీయ పోటీల్లో క్రమశిక్షణ లేకపోవడం వల్లనే విజయాలు సాధించలేకపోతున్నాం అన్నారు. క్రీడల్లో స్వార్థం, నైపుణ్యం ఉంటేనే రాణిస్తాం. బాల్యంలో ఒక లక్ష్యం పెట్టుకుంటేనే మంచి భవిష్యత్ ఉంటుంది. ప్రతి క్రీడాకారుడు ఆటల మీద దృష్టి సారించాలి. ఆడాలనే కసి ఉంటేనే దేశం తరపున ఆడే అవకాశం వస్తుంది. ఆటలో లీనమై, అదే ప్రపంచం అనుకోని ముందుకు నడవండి అప్పుడే జీవితం బాగుటుంది. గత ప్రభుత్వాలు ఆటలను పట్టించుకోలేదు. తెలంగాణ అంతటా క్రీడా స్ఫూర్తి నింపాలని ఆలోచనతో సీఎం రేవంత్ రెడ్డి ముందుకు సాగుతున్నారని వివరించారు. ఆటలను టైం పాస్ గా కాకుండా విజయం సాధించే దిశగా అడుగులు వేయండి.దేశం, రాష్ట్రం తరుపున ఆడాలనే స్ఫూర్తి ఉండాలని సూచించారు. ఇకపోతే సీఎం కప్ -2026 సెకండ్ ఎడిషన్ కార్యక్రమం సందర్భంగా నేషనల్ మాస్టర్స్ అ÷-లథెట్స్ అసోసియేషన్ కు సంబంధించిన వివిధ విభాగాల్లో అంతర్జాతీయ, జాతీయ, రాష్ట్రస్థాయి మెడల్స్ సాధించిన అథ్లెట్స్ ను క్రీడల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి అభినందించారు. వివిధ అ÷-లథెట్స్ లో మెడల్స్ సాధించి భారత, తెలంగాణ ఖ్యాతిని ప్రపంచానికి చాటిన అథ్లెట్స్ ను నేటి తరం ఆదర్శంగా తీసుకోవాలని మంత్రి వాకిటి శ్రీహరి పిలుపునిచ్చారు.

# కాంగ్రెస్ నేత జీవన్ రెడ్డకి అస్వస్థత

**హుటాహుటిన హైదరాబాద్ నిమ్స్‌కు తరలింపు**

**హైదరాబాద్,ఫిబ్రవరి20 :** కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, మాజీ మంత్రి జీవన్ రెడ్డి అస్వస్థతకు గురయ్యారు. వాంతులు, విరేచనాలతో బాధపడుతుండగా కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం హైదరాబాద్ నిమ్స్ హాస్పిటల్‌కు తరలించారు. కాగా, జీవన్ రెడ్డి ఇటీవల కాలంగా కాంగ్రెస్ పార్టీలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నాడు. బీఆర్ఎస్ నుంచి గెలిచి కాంగ్రెస్ లో చేరిన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్, జీవన్ రెడ్డి మధ్య వర్గపోరు కొనసాగుతోంది.ఒక దశలో పార్టీని కూడా వీడుతానని జీవన్ రెడ్డి అలకబూనడంతో అధిష్ఠానం బుజ్జగింపులతో వెనక్కి తగ్గారు. ఇటీవల నిర్వహించిన మున్సిపల్ ఎన్నికల్లో సైతం తన వర్గం అభ్యర్థులను నిలబెట్టి గెలిపించుకున్నాడు. సీనియర్ అయిన తనను సరిగా గౌరవం ఇవ్వడం లేదని అసృంతృప్తికి లోనవుతున్నాడు. జీవన్ రెడ్డి ఆరోగ్య పరిస్థితిపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# సాంకేతిక విప్లవంలో ఇదో అంకం



ఎలా మార్చాయో ప్రస్తావించారు. ఏఐ కూడా అలాంటి విప్లవాత్మక సాంకేతికతేనని, ఇది కేవలం ఇంకొక టెక్నాలజీ కాదని, మానవ పరిణామ క్రమంలో అత్యంత శక్తివంతమైన మలుపని అభివర్ణించారు. మునుపటి యంత్రాల మాదిరిగా కాకుండా ఏఐ స్వయంగా నేర్చుకోగలదని, విశ్లేషించ గలదని, నిర్ణయాలు తీసుకోగలదని పేర్కొన్నారు. రోబోటిక్స్‌తో కలిసినప్పుడు యంత్రాలు మానసిక మేథస్సుతో పాటు శారీరక సామర్థ్యాన్ని కూడా పొందుతున్నాయని వివరించారు. ప్రపంచ ఏఐ పోటీ ఇప్పటికే ప్రారంభమైందని.. కొన్ని దేశాలు, కంపెనీలు ముందంజలో ఉన్నాయని సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. ఏఐ రంగంలో ఎన్నో అవకాశాలు ఉన్నాయి. వాటిని భారత్ అందిపుచ్చుకోవాలి. ఏఐలో స్టార్టప్‌లను ప్రోత్సహించాలి. ప్రతి ఆరు నెలలకోసారి హైదరాబాద్ వంటి ప్రదేశంలో ఏఐ సదస్సులు జరగాలని రేవంత్ అన్నారు. ప్రపంచంలోని టెక్నాలజీ దిగ్గజాలన్నీ ఈ సదస్సుకు వచ్చాయని, ఆలోచనలే మన జీవితాలను మార్చివేస్తాయని చెప్పారు. మనిషి అత్యున్నత ఆవిష్కరణ అయిన ఏఐ ఫలితాలు మన కోసం చూస్తున్నాయి. మనిషి కంటే ఏఐకి ఎక్కువ తెలివితేటలు ఉన్నాయని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ప్రస్తుతం యావత్ ప్రపంచాన్ని ప్రభావితం చేస్తున్న ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) రంగంలో భారత్ ముందంజలో నిలవాలంటే కేంద్ర ప్రభుత్వంలో ప్రత్యేక ఏఐ మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సూచించారు. ఏఐ వినియోగం, నియంత్రణ, చట్టపరమైన మార్గదర్శకాలు, జాతీయ భద్రత వంటి అంశాలను సమగ్రంగా నిర్వహించేందుకు ప్రత్యేక వ్యవస్థ అవసరమని సీఎం స్పష్టం చేశారు. గత పారిశ్రామిక విప్లవాల సమయంలో జరిగిన అవకాశ నష్టాలను గుర్తు చేస్తూ, ఈసారి భారత్ అలాంటి తప్పిదం చేయకూడదని హెచ్చరించారు. సేవలు, సాఫ్ట్‌వేర్ రంగాల్లో విజయం సాధించిన భారత్, ప్రపంచ స్థాయి కోర్ టెక్నాలజీ ఉత్పత్తుల్లో కూడా నాయకత్వం వహించాలని పిలుపునిచ్చారు. ప్రపంచవ్యాప్తంగా ఏఐ పరిణామాలను నిశితంగా పర్యవేక్షించేందుకు కేంద్ర, రాష్ట్రాల సమన్వయంతో జాతీయ ఏఐ వార్ రూమ్ ఏర్పాటు చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి ప్రతిపాదించారు. కేంద్రం అనుమతిస్తే హైదరాబాద్‌లో అలాంటి వార్ రూమ్ నిర్వహించేందుకు తెలంగాణ సిద్ధంగా ఉందని తెలిపారు. ప్రపంచ స్థాయి పరిశోధనలకు ఊతమిచ్చే ఏఐ యూనివర్సిటీని దేశంలో స్థాపించాలని సూచించారు. ఏఐ విస్తరణ నేపథ్యంలో ఉపాధిపై ఉద్భవిస్తున్న ఆందోళనలను ప్రస్తావిస్తూ.. కొన్ని రంగాల్లో ఉద్యోగ నష్టాలు సంభవించవచ్చని పేర్కొన్నారు. అయితే సరైన రీస్కిల్లింగ్, అప్-స్కిల్లింగ్ చర్యల ద్వారా ఏఐ వల్ల సృష్టించబడే కొత్త అవకాశాలు మరింత విస్తృతంగా ఉంటాయని అభిప్రాయపడ్డారు. యువతను ఏఐ - ఆధారిత భవిష్యత్తుకు సిద్ధం చేయాలని పిలుపునిచ్చారు.స్టార్టప్‌లకు మద్దతు కల్పించేందుకు జాతీయ ఏఐ నిధి ఏర్పాటు చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి ప్రతిపాదించారు. దేశవ్యాప్తంగా ఏఐ ఆవిష్కరణలకు కేంద్రంగా నిలిచే 'ఏఐ స్టార్టప్ విలేజ్'ను తెలంగాణలో ఏర్పాటు చేయడానికి రాష్ట్రం సిద్ధంగా ఉందని ప్రకటించారు. ఏఐ రంగంలో విధానాలు, చట్టాలు, నైతిక ప్రమాణాలకు మార్గనిర్దేశర చేసే అత్యున్నత సంస్థగా ఇండియా ఏఐ కౌన్సిల్ ఏర్పాటు చేయాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీని కోరారు.సామాజిక న్యాయం, పేదరిక నిర్మూలన, ప్రజా సేవల మెరుగుదల, జాతీయ భద్రతకు తోడ్పడేలా.. ఏఐ అభివృద్ధి ఉండాలని సీఎం రేవంత్‌రెడ్డి పిలుపునిచ్చారు. బాధ్యతాయుతమైన, సమ్మిళిత, భవిష్యత్ దృష్టితో కూడిన ఏఐ వ్యవస్థను నిర్మించేందుకు ప్రపంచ నిపుణులు, సంస్థలు కలిసి పనిచేయాలని ముఖ్యమంత్రి కోరారు. ఈ మార్పు యుగంలో భారత్ నాయకత్వం వహించాల్సిన సమయం ఇదేనని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు.

# డిజిటల్ గవర్నెన్స్‌లో రోల్ మోడల్‌గా తెలంగాణ

**తెలంగాణ రైజింగ్'లో ట్రాన్స్ ఫార్మేషన్ టూల్ గా టెక్నాలజీ**

**కటింగ్ ఎడ్జ్ టెక్నాలజీ స్ సామాన్యుడికి చేరువ చేయాలన్న తపన**

**ఇండియా ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్ 2026' చర్చా కార్యక్రమంలో మంత్రి శ్రీధర్ బాబు**




**న్యూఢిల్లీ,ఫిబ్రవరి 20 :** ఏఐ, క్వాంటం కంప్యూటింగ్, బ్లాక్ చెయిన్ లాంటి కటింగ్ ఎడ్జ్ టెక్నాలజీస్ ను సామాన్యుడికి చేరువ చేసి... డిజిటల్ గవర్నెన్స్ లో తెలంగాణను దేశంలోని ఇతర రాష్ట్రాలకు రోల్ మోడల్ గా తీర్చి దిద్దాలన్నదే తమ ప్రభుత్వ సంకల్పమని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పునరుద్ఘాటించారు. 'తెలంగాణ రైజింగ్ 2047' లక్ష్య సాధనలో టెక్నాలజీని కేవలం ఓ సాఫ్ట్వేర్ గా మాత్రమే కాకుండా... ఓ ట్రాన్స్ ఫార్మేషన్ టూల్ గా మార్చుకుంటున్నామన్నారు. ఆ దిశగా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తోన్న ప్రణాళికలను న్యూఢిల్లీ భారత్ మండపంలో 'ఇండియా ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్ 2026'లో భాగంగా శుక్రవారం 'ఏజెంట్స్ ఆఫ్ ఛేంజ్; ఏఐ ఫర్ గవర్నమెంట్ సర్వీసెస్ అండ్ క్లైమేట్ రెసిలియెన్స్' అంశంపై నిర్వహించిన ప్రత్యేక చర్చా కార్యక్రమంలో మంత్రి శ్రీధర్ బాబు వివరించారు. పౌర సేవలకు టెక్నాలజీని అనుసంధానం చేసి... ప్రభుత్వానికి, పౌరులకు మధ్య ఉండే దూరాన్ని తగ్గించేందుకు చిత్తశుద్ధితో కృషి చేస్తున్నామన్నారు. భారత్ ఫ్యూచర్ సిటీ, ఏఐ సిటీ, ఏఐ యూనివర్సిటీ, ఐకం, ఏఐ ఆధారిత తెలంగాణ డిజిటల్ ఎక్స్చేంజ్, భూ భారతి లాంటి విప్లవాత్మక సంస్కరణలు డిజిటల్ గవర్నెన్స్ లో తెలంగాణ బ్రాండ్ ను సుస్థిరం చేస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. సాంకేతిక ఫలాలను కేవలం ఓ ప్రాంతానికో లేదా వర్గానికో పరిమితం చేయకుండా అందరికీ చేరువ చేసేలా 'ఏజెంటిక్ ఏఐ' వినియోగంపై ప్రధానంగా దృష్టి సారించామన్నారు. టెక్నాలజీని కేవలం గవర్నెన్స్ కు మాత్రమే పరిమితం చేయకుండా వ్యవసాయం, వాతావరణ మార్పులు, ఆరోగ్యం, సుస్థిర నగరాల అభివృద్ధి, క్లీన్ ఎనర్జీ, డిజాస్టర్ మేనేజ్ మెంట్ తదితర రంగాలకూ విస్తరించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. తెలంగాణా అవకాశాల గని.. అపారమైన టాలెంట్ పూల్ మా బలం అని మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. తెలంగాణాలో ఏఐ పరిశోధలు, ఆవిష్కరణలకు ప్రభావశీలమైన టాలెంట్ పూల్ ఉందని తెలిపారు. ఏఐ సమ్మిట్ లో స్వీడెన్ వాణిజ్య ప్రతినిధులను ఉద్దేశించి ప్రసంగించారు.కృత్రిమ మేథ వెల్లువ వల్ల ఎదురయ్యే సవాళ్లను, అది తీసుకువచ్చే అవకాశాలను అందిపుచ్చుకునేందుకు సిఎం రేవంత్ రెడ్డి నాయకత్వం లోని మా ప్రభుత్వం ముందే సంసిద్ధమైంది. దానికి తగ్గట్టుగా సాఫ్ట్ వేర్ నిపుణుల నైపుణ్యాలు పెంచే కార్యక్రమాలు ప్రారంభించాం. ఇదిలావుంటే ఏఐ విస్తృతితో ఉద్యోగ విధుల్లో గణనీయమైన మార్పులు వస్తాయి. అందుకు అవసరమైన సన్నధను మొదలు పెట్టింది మా ప్రభుత్వమే.ఏఐ పరిశోధన కేంద్రాలు, అప్లికేషన్లు, సేవల వల్ల కొత్త ఉద్యోగాలు పుట్టుకొస్తాయి. యువత దీనిని అందిపుచ్చుకోవాలి.యువత, వృత్తి నిపుణులు మరింత సృజనాత్మక బాధ్యతలు చేపట్టేందుకు ఏఐ అపారమైన అవకాశాలను సృష్టిస్తుంది.స్కిల్లింగ్, రీ స్కిల్లింగ్ అనేది రెండేళ్లుగా మేం మంత్రంలా జపిస్తున్నాం.ప్రభుత్వ సేవలు, సంక్షేమ కార్యక్రమాల్లో ఏఐ వినియోగం వల్ల లాస్ట్ మైల్ కనెక్టివిటీ పెరుగుతుంది. దుర్వినియోగానికి ద్వారాలను మూసివేస్తుంది. ఇందుకు అవసరమైన అప్లికేషన్లను రూపొందించడం, నూతన ఆవిష్కరణలను చేపట్టేందుకు గ్లోబల్ టెక్ కంపెనీలు ముందుకు రావాలని అన్నారు. కృత్రిమ మేథ ఫలాలను ప్రజలందరి వద్దకు చేర్చేందుకు ప్రతి గ్రామానికి ఇంర్నెట్ కనెక్టివిటీని అందించే బృహత్తర యజ్ఞం ఇప్పటికే మొదలైంది. టీ-÷బైర్ ప్రతి గ్రామాన్ని ప్రపంచంతో కనెక్ట్ చేసేందుకు రెండేళ్లుగా శ్రమిస్తోంది. ఏఐ ఓ గేమ్ ఛేంజర్. దాన్ని మచ్చిక చేసుకోవాలి. మన నైపుణ్యాలకు పదును పెట్టుకుని దానిని నియంత్రణలోకి తెచ్చుకోవాలి. పెట్టుబడులకు తెలంగాణా స్వర్గధామం లాంటిది. కొత్తదనానికి రాష్ట్రం ఎప్పుడూ స్వాగతం పలుకుతూ ఉంటోంది.దీనికి అనుకూలమైన ఎకోసిస్టంను రాష్ట్రంలో అభివృద్ధి చేశాం. నిరంతర విద్యుత్తు సరఫరా, స్థిరమైన విధానాలు అమలు చేస్తున్నాం అని వివరించారు.

# మైత్రీవనం కోచింగ్ సెంటర్‌లో అగ్నిప్రమాదం

**సకాలంలో ఫైర్ సిబ్బంది రాకతో తప్పిన ముప్పు**

**హైదరాబాద్,ఫిబ్రవరి 20 :** అమీర్‌పేట మైత్రీవనం చౌరస్తాలోని ఆదిత్య ఎన్‌క్లేవ్ భవనంలో అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. కాంప్లెక్స్‌లోని ఓ కోచింగ్ సెంటర్‌లో మంటలు చెలరేగాయి. దీంతో పలువురు విద్యార్థులు అందులో చిక్కుకుపోయారు. అగ్నిమాపక సిబ్బంది ఘటనాస్థలికి చేరుకుని మంటలను ఆర్పివేశారు. నిచ్చెన సాయంతో 60 మందిని కిందికి దించారు. నీలగిరి బ్లాక్‌లోని షాపులను మూసివేయించారు. కోచింగ్ సెంటర్‌లోని విద్యార్థులను పంపించారు. గ్రౌండ్ ఫ్లోర్‌లోని ప్యానెల్ బోర్డులో షార్ట్‌సర్క్యూట్ వల్ల మంటలు చెలరేగినట్లు తెలుస్తోంది. మూడు అంతస్తుల వరకు మంటలు వ్యాపించినట్లు పోలీసులు తెలిపారు. పై అంతస్తులోని కొన్ని ఐటీ సంస్థల్లో ఉన్న కోచింగ్ తీసుకుంటున్న విద్యార్థులు మెట్ల మార్గం ద్వారా బయటకు వచ్చారు. మరికొందరిని అగ్నిమాపక సిబ్బంది బాల్కనీ ద్వారా, మెట్ల ద్వారా సురక్షితంగా కిందకు చేర్చారు. ఎవరికి ఎటువంటి గాయాలు కాలేదు. కొందరు కిందకు దూకేందుకు ప్రయత్నించగా వారిని అగ్నిమాపక సిబ్బంది కాపాడింది.

# ఎల్బీనగర్ చట్నీస్‌లో పేలుడు

**ముగ్గురు సిబ్బందికి గాయాలు**

**హైదరాబాద్,ఫిబ్రవరి 20 :** ఎల్బీనగర్‌లోని ఆర్కేపురం చట్నీస్ హోటల్‌లో పేలుడు సంభవించింది. భారీ శబ్దానికి వినియోగదారులు పరుగులు తీశారు. ఈ ఘటనలో ముగ్గురు హోటల్ సిబ్బందికి తీవ్రగాయాలయ్యాయి. క్షతగాత్రులను ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఇడ్లీ స్టీమర్‌లో పేలుడు సంభవించినట్లు తెలుస్తోంది. సమాచారం తెలుసుకున్న ఎల్బీనగర్ పోలీసులు ఘటనా స్థలికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు. అధిక వేడిమి కారణంగానే స్టీమర్ పేలిపోయినట్లు పోలీసులు ప్రాథమికంగా అంచనాకు వచ్చారు. పోలీసులు, హైడ్రా సిబ్బంది, బాంబు స్క్వాడ్ బృందాలు పేలుడు సంభవించిన కిచెన్‌ను పరిశీలించాయి. ఇడ్లీ స్టీమర్ వేడెక్కడంతోనే పేలుడు సంభవించిందా? ఇంకేమైనా కారణాలు ఉన్నాయా? అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.



# స్మగ్లర్ల ఆగడాలు అరికట్టేందుకు

## ఎక్సైజ్ శాఖ సిబ్బందికి ఆయుధాలు

## ప్రభుత్వం పరిశీలిస్తోందన్న మంత్రి జూపల్లి

హైదరాబాద్,ఫిబ్రవరి20(ఆర్ఎన్ఎ): స్మగ్లర్ల ఆగడాలను అరికట్టడంతో పాటు అధికారుల ఆత్మరక్షణ కోసం ఎక్సైజ్ శాఖకు ఆయుధాలు ఇచ్చే అంశం ప్రస్తుతం ప్రభుత్వం పరిశీలనలో ఉందని ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. వారికి అవసరమైన శిక్షణ ఇచ్చి ఆయుధాలను అప్పగిస్తామని వెల్లడించారు. తెలంగాణ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్స్ అసోసియేషన్ రూపొందించిన డైరీ, క్యాలెండర్లను రవీంద్రభారతిలో మంత్రి జూపల్లి శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మాదకద్రవ్యాల మహమ్మారిని రాష్ట్ర సరిహద్దుల వరకూ తరిమికొట్టి, తెలంగాణను డ్రగ్స్ రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. డ్రగ్స్ వల్ల కలిగే సామాజిక అనర్థాలపై ఆందోళన వ్యక్తం చేశారు. డ్రగ్స్ ఫ్రీ తెలంగాణెలి లక్ష్యం కావాలని ఆశాభావం వ్యక్తం చేశారు. విధి నిర్వహణలో ప్రాణాలను పణంగా పెట్టి గంజాయి ముఠాను అడ్డుకునే క్రమంలో కానిస్టేబుల్ సౌమ్య మృతి చెందడం దురదృష్టకరమని మంత్రి పేర్కొన్నారు. ఆమె కుటుంబానికి ప్రభుత్వం అన్ని విధాలా అండగా నిలుస్తుందని అన్నారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి కోటి రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించిందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ శాఖ అదనపు కమిషనర్ సయ్యద్ యాసిన్ ఖురేషీ, ఎక్సైజ్ అకాడమీ డైరెక్టర్ సురేష్ రాథోడ్, జాయింట్ కమిషనర్ జి.అంజన్ రావు, డిప్యూటీ కమిషనర్ జె. హరికిషన్, ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్స్ అసోసియేషన్ అధ్యక్షులు సూర కృష్ణ, జనరల్ సెక్రటరీ చిరంజీవి, తదితరులు పాల్గొన్నారు.

# జీవన్‌రెడ్డి మర్యాదకు భంగం కలిగించకండి

## కాంగ్రెస్ అధిష్టానానికి జగ్గారెడ్డి వినతి

**హైదరాబాద్,ఫిబ్రవరి 20 :** కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, మాజీ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డిపై టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ కష్ట కాలంలో పార్టీతో ఉన్న జీవన్ రెడ్డికి గౌరవం ఇచ్చే విధంగా పార్టీ హైకమాండ్ చొరవ తీసుకోవాలని జగ్గారెడ్డి డిమాండ్ చేశారు.జగ్గారెడ్డి తాజాగా మాట్లాడుతూ..'కాంగ్రెస్ పార్టీ కార్యకర్తగా, నాయకుడిగా నా వ్యక్తిగత అభిప్రాయాన్ని రాష్ట్ర ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్, పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్‌కు మీడియా ద్వారా తెలియజేస్తున్నా. జీవన్ రెడ్డికి ఎంపీ, ఎమ్మెల్యే టిక్కెట్ ఇచ్చినా పరిస్థితులు అనుకూలించక ఓడిపోయారు. కాంగ్రెస్ పది సంవత్సరాలు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఎమ్మెల్యేగా, ఎమ్మెల్సీగా పార్టీలోనే ఉన్నాడు. రాజకీయంగా జీవన్ రెడ్డికి ఎన్నో ఆఫర్లు వచ్చినా కాంగ్రెస్‌తోనే ఉన్నారు. కష్ట కాలంలో పార్టీలో ఉన్న జీవన్ రెడ్డికి అవమానం జరగకుండా కాంగ్రెస్ పెద్దలు చొరవ చూపాలి. జీవన్ రెడ్డికి గౌరవం వచ్చే విధంగా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వారిని కోరుతున్నా అంటూ వ్యాఖ్యలు చేశారు. ఇదిలా ఉండగా.. కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి తీవ్ర అస్వస్థతకు గురైన విషయం తెలిసిందే. దీంతో, జీవన్‌రెడ్డిని ఆయన కుటుంబ సభ్యులు శుక్రవారం ఉదయం హైదరాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రికి తరలించారు. అయితే, ఫుడ్ పాయిజన్ అయిందని జీవన్ రెడ్డి కుటుంబ సభ్యులు వెల్లడించారు. నిమ్స్‌లో చికిత్స అందిస్తున్నట్టు సమాచారం.

## ఫుడ్ పాయిజనింగ్‌తో విద్యార్థులు ఆస్పత్రిపాలు

**మెదక్,ఫిబ్రవరి 20 :** జిల్లాలోని రేగోడ్ మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో ఫుడ్ పాయిజన్ జరిగింది. దాంతో పలువురు విద్యార్థినులు అస్వస్థతకు గురికావడంతో ప్రభుత్వం ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. గురువారం మధ్యాహ్నం గుడ్డు కూర తిన్నారు. అయితే అదే గుడ్డు కూరను రాత్రికి పులుసగా తయారుచేసి విద్యార్థులకు వడ్డించినట్లు తెలుస్తోంది. తద్వారా 25 మంది విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు. ప్రస్తుతం పది విద్యార్థులు తిరిగి కోలుకున్నట్లు డాక్టర్లు చెబుతున్నారు.

# రాజ్యసభలో తెలంగాణ బిల్లు ఆమోదం పొందిన రోజు

## ఎక్స్ వేదికగా హరీష్ రావు పోస్ట్

**హైదరాబాద్,ఫిబ్రవరి20 :** రాజ్యసభలో తెలంగాణ బిల్లు ఆమోదం పొంది నేటికి 12 ఏళ్ల అవుతోంది. ఈ నేపథ్యంలో మాజీ మంత్రి హరీశ్ రావు ఎక్స్ అకౌంట్‌లో ఓ ట్వీట్ చేశారు. బిల్ ఈజ్ పాస్డ్ అన్న టైటిల్‌తో ఓ ట్వీట్ చేశారు. తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన క్రమాన్ని తన పోస్టులో ఆయన వెల్లడించారు. 2014, ఫిబ్రవరి 20వ తేదీన తెలంగాణ బిల్లుకు రాజ్యసభలో ఆమోదం దక్కినట్లు చెప్పారు. శాంతియుతంగా సాగిన స్వరాష్ట్ర ఉద్యమానికి సంకేత సూచకంగా బిల్లు పాసైనట్లు హరీశ్ రావు తన పోస్టులో పేర్కొన్నారు. కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు సాధ్యమైనట్లు చెప్పారు. కేసీఆర్‌తో కలిసి విక్టరీ సంకేతం చేస్తున్న ఫోటోను తన ఎక్స్ అకౌంట్‌లో పోస్టు చేశారు. కొన్ని దశాబ్దాల త్యాగం, పోరాటం, ఆత్మగౌరవం.. చివరకు కొత్త రాష్ట్రాన్ని ఏర్పాటు చేసినట్లు హరీశ్ తన ఎక్స్‌లో తెలిపారు. జై తెలంగాణ, జై కేసీఆర్ అన్నారు.

# కర్రెగుట్టలో పేలిన ఐఇడి బాంబు

## జవాన్‌కు తీవ్ర గాయాలు..హైదరాబాద్‌కు తరలింపు

**ములుగు,ఫిబ్రవరి 20 :** జిల్లాలోని వెంకటాపురం మండలం తెలంగాణ , చత్తీస్‌ఘడ్ సరిహద్దులోని పాముునూరు సమీపంలోని కర్రెగుట్టలో జవానులు సెర్చ్ అపరేషన్ చేస్తుండగా ఐఈడీ బాంబు పేలి జవానుకు గాయాలయ్యాయి. సంఘటన వివరాలు ఇలా ఉన్నాయి. కర్రెగుట్టల్లోని పాముునూరు, జెల్లా గ్రామాల సమీపంలో 39 బెటాలియన్ సీఆర్పీఎఫ్ బృందాలు శుక్రవారం సెర్చ్ అపరేషన్ నిర్వహించాయి. ప్రమాదవశాత్తు ఐఈడీ బాంబు పేలి నవజీత్ అనే జవాన్‌కు తీవ్ర గాయాలయ్యాయి. శుక్రవారం ఉదయం నుంచి పోలీసు బృందాలు పామూనూరు నుంచి జెల్లా గ్రామానికి రోడ్డు వేసే క్రమంలో 11 ఐఈడీ బాంబులను గుర్తించి నిర్వీర్యం చేశారు. 12 వ బాంబును గుర్తించి నిర్వీర్యం చేసే క్రమంలో పేలి ఈ ప్రమాదం జరిగింది. జవాన్ కాలుకు తీవ్ర గాయాలు కావడంతో అతడిని హుటాహుటినా వెంకటాపురం తరలించి హెలికాప్టర్‌లో మెరుగైన వైద్య కోసం హైదరాబాద్‌కు తరలించారు.

# అన్నదాతల సమస్యలు పరిష్కరించడంలో ఘోరంగా విఫలం

- దేవాదుల మోటర్లు ఎందుకు ఆగిపోయాయి
- పంటుల ఎండుతున్నా ఎందుకు పట్టించుకోరు
- ఏపీకి నీళ్లు వదిలేందుకే బంద్ చేశారని ఆరోపణ
- రైతుభరోసాపై ఇంకా తాత్సారం ఎందుకు
- దేవాదుల పంప్‌హౌజ్ వద్ద హరీష్ రావు



**వరంగల్,ఫిబ్రవరి 20 :** అన్నదాతల సమస్యలు పరిష్కరించడంలో రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు సంచలన వ్యాఖ్యలు చేశారు. దేవాదుల ప్రాజెక్టు ఆయకట్టు రైతులకు నీరు ఇవ్వడంలో ప్రభుత్వం విఫలమైందని ధ్వజమెత్తారు. రైతులపై పగబట్టారా..? అంటూ ఫైర్ అయ్యారు. కనీసం కాలువలు కూడా తవ్వలేకపోయారని మండిపడ్డారు. వరంగల్ జిల్లాలో హరీశ్‌రావు శుక్రవారం పర్యటించారు. దేవన్నపేట పంప్‌హౌస్ దగ్గర దేవాదుల మోటార్లని పరిశీలించాక మీడియాతో మాట్లాడారు. మోటార్లు ఎందుకు ఆగాయంటూ సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. గోదావరిలో నీరు వృథాగా పోతున్నా... దేవన్నపేటలో మూడు మోటార్లు పది రోజులుగా ఎందుకు పని చేయడం లేదని ప్రశ్నించారు. గతంలో మంత్రులు వచ్చి మోటార్లు ప్రారంభిస్తామని చెప్పి.. చివరకు ప్రారంభించకుండా వెళ్లారని దుయ్యబట్టారు. రైతులపై పగబట్టారా..?, కనీసం కాలువలు కూడా తవ్వలేకపోయారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అప్పుడు 60వేల ఎకరాల్లో పంట నష్టం జరిగిందని చెప్పుకొచ్చారు. దేవాదుల ప్రాజెక్టులో అతి పొడవైన, లోతైన పంప్ హౌస్ దేవన్నపేట అని తెలిపారు. బీఆర్ఎస్ హయాంలోనే దేవాదుల థర్డ్ ఫేస్ పూర్తి చేశామని హరీశ్‌రావు ప్రస్తావించారు. నాడు దేవాదులపై కాంగ్రెస్ చిన్నచూపు చూస్తే... కేసీఆర్ అధికారంలోకి వచ్చాక ప్రాజెక్టు పూర్తి చేశారని స్పష్టం చేశారు. కేసీఆర్ హయాంలో దేవాదుల ఆయకట్టును 3లక్షల 17వేల ఎకరాలకు పెంచామని చెప్పుకొచ్చారు. కాంగ్రెస్ నిర్లక్ష్యం వల్ల లక్షల ఎకరాల్లో పంటలు ఎండిపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ సర్కార్.. వరంగల్ జిల్లా రైతాంగం నోరుకొడుతోందని మండిపడ్డారు. కేసీఆర్ హయాంలో దేవాదులపై రూ.7,300 కోట్లు ఖర్చు చేశామని, 80శాతం ప్రాజెక్టు పూర్తి చేశామని చెప్పుకొచ్చారు. 2026 మార్చి కల్లా దేవాదుల పూర్తి చేస్తామని మంత్రులు చెప్పారని... ఇప్పటికీ పైసా పని కూడా చేయలేదని నిలదీశారు. పెద్ద పెద్ద డైలాగులు కొట్టిన మంత్రులు ఎక్కడికి పోయారని హరీశ్‌రావు నిలదీశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం రైతులకు అన్నివిధాలా అండగా నిలిస్తే కాంగ్రెస్ సర్కార్ మాత్రం ఏమీ పట్టనట్టుగా ఉంటోందని ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. తమ హయాంలో దేవాదుల ప్రాజెక్టు మీద రూ.7,300 కోట్లు ఖర్చు పెట్టి 80 శాతం పనులు పూర్తి చేశామని పేర్కొన్న ఆయన రేవంత్ ప్రభుత్వం కనీసం రూ.2 వేల కోట్లు కూడా ఖర్చు చేసేందుకు సిద్ధంగా లేదని మండిపడ్డారు.'కేసీఆర్ పాలనలో మేము దేవాదుల ప్రాజెక్టుకు ప్రాధాన్యమిచ్చాం. రూ.7.300 కోట్ల ఖర్చుతో 47 వేలు ఉన్న ఆయకట్టును, 3 లక్షల 17 వేల ఎకరాలకు పెంచాం. మరో 33 వేల ఎకరాలు ఈ ప్రాజెక్టుకు అవసరమవ్వగా.. 30 వేల ఎకరాలు భూసేకరణ కూడా పూర్తి చేశాం. ఇంకొక 3వేల ఎకరాలు భూసేకరణ చేయాల్సి ఉంది. దాదాపు రూ.1,000 నుండి రూ.2,000 కోట్లు ఖర్చు పెడితే ఇంకో 2,40,000 ఎకరాల ఆయకట్టు సృష్టించవచ్చు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన రెండున్నర ఏండ్లలో కనీసం రూ.100 కోట్లు కూడా ఖర్చు చేయలేదని కాంగ్రెస్‌పై హరీశ్ రావు విరుచుకుపడ్డారు. రైతులను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎమ్మెల్యే హరీశ్ రావు తీవ్రంగా విమర్శించారు. నాట్ల సమయంలో ఇవ్వాల్సిన 'రైతు బంధు' నిధులను ఇంకా విడుదల చేయకపోవడంపై ఆయన మండిపడ్డారు. శుక్రవారం ఆయన రైతు బంధు ఎప్పుడిస్తారు? అని సీఎం రేవంత్ రెడ్డిని నిలదీశారు. 'మున్సిపల్ ఎన్నికల కోడ్ అయిపోగానే 17వ తేదీన రైతుబంధు ఇస్తా అన్నాడు, 20వ తేదీ వచ్చింది. అయినా ఇంకా రైతుబంధు రాలేదు. రైతుబంధు నాట్లు వేసేటప్పుడు ఇస్తారా?.. కోతలు జరిగేటప్పుడు ఇస్తారా?' అని రేవంత్‌ను హరీశ్ సూటిగా ప్రశ్నించారు. 'ఇప్పటికే రెండు పంటలకు రైతు బంధు వేయలేదు, ఈ సారి అయినా వేస్తారా లేదా? బడా కాంట్రాక్టర్ల దగ్గర కమిషన్ల కోసం రూ.20వేల కోట్ల బకాయిలు చెల్లించావు కానీ రైతులకు రైతుబంధు వేయడానికి డబ్బులు లేవా?' అని కాంగ్రెస్ సర్కార్ దాటవేత ధోరణిపై హరీశ్ రావు ధ్వజమెత్తారు.

# హామీల అమలుకు తగ్గట్లుగా బడ్జెట్

- వాస్తవాలకు దగ్గరగా నిధుల కేటాయింపు
- అధికారంలోకి వచ్చి 800 రోజులైనా దిక్కులేదు
- మాజీమంత్రి హరీష్ రావు విమర్శలు

**సిద్దిపేట,ఫిబ్రవరి20 :** కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేసేలా బడ్జెట్‌లో కేటాయింపులు చేపట్టాలని బీఆర్ఎస్ నాయకుడు, మాజీ మంత్రి హరీష్ రావు డిమాండ్ చేశారు. వాస్తవాలకు దగ్గరగా బడ్జెట్‌ను తయారు చేయాలని సూచించారు. సిద్దిపేట పట్టణంలోని 37వ వార్డులో బీఆర్ఎస్ కార్యాలయాన్ని ప్రారంభించిన అనంతరం మీడియా సమావేశంలో మాట్లాడారు. వంద రోజుల్లో ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామని సోనియా, రాహుల్ రాసిచ్చిన బాండ్ పేపర్లు ఏమాయ్యాయని ప్రశ్నించారు. అధికారంలోకి వచ్చి 800 రోజులైనా ఒక్క హామీకి దిక్కులేదని, గెలిచిన నెలకే వృద్ధులు, బీడీ, చేనేత, గీత కార్మికులకు రూ. 4000 పెన్షన్ అన్నారు. 27 నెలలైనా రాలేదని మండిపడ్డారు. ఈ బడ్జెట్‌లో ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క నిధులు పెడతారా, లేదా? అంటూ ప్రశ్నించారు. నెలకు రూ. 2500 ఇస్తామని ఆశచూపి మహిళల ఓట్లు దండుకున్నారు. ఒక్కరికైనా రూపాయి ఇవ్వలేదని ఆరోపించారు. వెంటనే బ్జడెట్‌లో మహిళలకు నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు.కేసీఆర్ ఇచ్చిన ఫీజు రీయింబర్స్‌మెంట్ కూడా ఎగ్గొట్టారని, రాజీవ్ యువ వికాసం అంతా బూటకమని మండిపడ్డారు. కాంగ్రెస్ తెచ్చిన ఎస్సీ, బీసీ, రైతు డిక్లరేషన్లన్నీ ఉత్త మాటలే. అసెంబ్లీలో మాయ మాటలు మాని, వాస్తవ బడ్జెట్ ను ప్రవేశపెట్టాలని కోరారు. ఈ నెల 26వ తేదీ నుంచి ప్రారంభం కానున్న అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో ప్రజలకిచ్చిన హామీలకు నిధులు కేటాయించాలని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్కను డిమాండ్ చేశారు. చదువుకునే పిల్లలకు టెన్త్ పాస్ అయితే రూ. 10వేలు, ఇంటర్ పాస్ అయితే రూ. 25 వేలు, డిగ్రీకి రూ. 50వేలు, పీజీ చదివితే లక్ష రూపాయలు ఇస్తామని చెప్పి, ఈరోజు వరకు ఒక్క విద్యార్థికి కూడా ఒక్క రూపాయి ఇచ్చిన పాపాన పోలేదని దుయ్యబట్టారు. కామారెడ్డి బీసీ డిక్లరేషన్ సభలో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని, ఏటా రూ. 20 వేలు కోట్ల బ్జడెట్ కేటాయిస్తామని చెప్పి, అధికారంలోకి వచ్చాక బీసీలకు కాంగ్రెస్ పార్టీ మొండిచేయి చూపిందని విమర్శించారు . వరంగల్ సభలో రాహుల్ గాంధీ రైతు డిక్లరేషన్ అని చెప్పి మాయమాటలు చెప్పారని, ఏటా రూ. 15వేలు రైతుబంధు, పంటల బీమా, అన్ని పంటలకు బోనస్ ఇస్తామని చెప్పి రైతులను నిలువునా దగా చేశారని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులు, బీసీలు, ఎస్సీలు, ఎస్టీలు, యువత.. ఇలా అన్ని వర్గాలను మోసం చేసిందని పేర్కొన్నారు. గతంలో అవ్వాతాతలకు కేవలం రూ. 200 ఉన్న పెన్షన్‌ను కేసీఆర్ రూ. 2 వేలకు చేయగా కాంగ్రెస్ రూ. 4వేలు ఇస్తామని హామీ ఇప్పటి వరకు నెరవేర లేదని అన్నారు. ఈనెల 26న ప్రవేశపెట్టే బడ్జెట్‌లో బీడీ కార్మికులు, వృద్ధులు, వితంతువులు, ఎయిడ్స్ బాధితులు, గీత , చేనేత కార్మికులందరికీ తక్షణమే రూ. 4వేలు పెన్షన్ ఇచ్చేలా నిధులు కేటాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బ్జడెట్‌లో చెప్పిన మాటలకు కూడా విలువ లేకుండా చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కనీసం ఈ బడ్జెట్‌నైనా వాస్తవాల ఆధారంగా, వాస్తవికతకు దగ్గరగా రూపొందించాలని, రూ. 4000 పెన్షన్, మహిళలకు నెలకు రూ. 2500 ఇచ్చే హామీలను అమలు చేసేలా బ్జడెట్‌లో నిధులు పొందుపరచాలని బీఆర్ఎస్ పక్షాన డిమాండ్ చేశారు.

# రేషన్ బియ్యం నాణ్యతలో రాజీ పడొద్దు

## బాగ్ లింగంపల్లి గోదాములో ఆకస్మిక తనిఖీ



హైదరాబాద్,ఫిబ్రవరి 20 :పేద ప్రజలు కూడా సంపన్నులతో సమానంగా సన్నబియ్యంతో భోజనం చేయాలన్న మహత్తర సంకల్పంతో తెలంగాణ ప్రభుత్వం రేషన్ దుకాణాల ద్వారా సన్నబియ్యం సరఫరా చేస్తున్నట్లు పౌరసరఫరాల శాఖ ప్రధాన కార్యదర్శి మరియు ఎక్స్-ఆఫిషియో కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర తెలిపారు. బియ్యం నాణ్యత విషయంలో ఏమాత్రం రాజీ పడకూడదని ఆయన అధికారులను కఠినంగా ఆదేశించారు.శుక్రవారం హైదరాబాద్‌లోని బాగ్ లింగంపల్లిలో ఉన్న సివిల్ సప్లైస్ గోదామును కమిషనర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ÷ూదాపు రెండు గంటలపాటు గోదాములో నిల్వ ఉన్న బియ్యం సంచులను యాదృచ్ఛికంగా తెరిపించి నాణ్యతను స్వయంగా పరిశీలించారు. బియ్యంలో నూకల శాతం, తేమ శాతం వంటి అంశాలపై అధికారులను ప్రశ్నించి పూర్తి వివరాలు తెలుసుకున్నారు. గోదాముకు వచ్చిన బియ్యాన్ని స్వీకరించే దశలోనే క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించాలని, ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఉన్న నిల్వలను తిరస్కరించాలని గోదాం ఇన్‌చార్జ్‌లకు సూచించారు. ఈ విషయంలో ఏం మాత్రం రాచి పడిన కఠినంగా వ్యవహరిస్తానని హెచ్చరించారు. ప్రజలకు చేరే ప్రతి బియ్యం గింజ నాణ్యమైనదిగా ఉండేలా బాధ్యతగా వ్యవహరించాలన్నారు.సరఫరా వ్యవస్థలో పారదర్శకత కోసం స్టాక్ రిజిస్టర్లు, ఇన్‌వర్డ్?అవుట్‌వర్డ్ వివరాలు, రవాణా రికార్డులను కమిషనర్ పరిశీలించారు. రేషన్ షాపులకు బియ్యం సరఫరాలో ఎలాంటి ఆలస్యం జరగకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ÷రిళిదాములో పని చేస్తున్న హమాలీలతో మాట్లాడిన కమిషనర్ గారు వారి పనివాతావరణం, సౌకర్యాలపై వివరాలు తెలుసుకున్నారు. కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు.'ప్రజల విశ్వాసమే మా బలం. ఆ విశ్వాసాన్ని నిలబెట్టుకోవాలంటే నాణ్యతే ప్రమాణం కావాలి. రేషన్ బియ్యం విషయంలో చిన్న తప్పిదం కూడా సహించమని కమిషనర్ స్పష్టం చేశారు. ఈ తనిఖీలో హైదరాబాద్ జిల్లా మేనేజర్ కె. సాయి అరుణ్, అదనపు జిల్లా మేనేజర్ దీప్తి, గోదాం ఇన్‌చార్జ్‌లు గోపాలకృష్ణ, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఏప్రిల్‌లో తెలంగాణలో సర్ ప్రక్రియ

## జిల్లాల అధికారులకు ఎన్నికల అధికారి సూచనలు

**హైదరాబాద్,ఫిబ్రవరి 20 :** ఏప్రిల్‌లో ప్రారంభం కానున్న ప్రత్యేక ఓటర్ల సమగ్ర సవరణ ఎస్ఐఆ÷-కు సంబంధించి సన్నాహకాలను వేగవంతం చేయాలని కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల నేపథ్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి శిక్షణ కార్యక్రమాలను ముమ్మరం చేశారు. ఈ నేపథ్యంలో హైదరాబాద్‌లోని సీఈవో కార్యాలయం నుంచి మెదక్, మల్కాజిగిరి, సంగారెడ్డి, రంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాల సహాయ ఎన్నికల నమోదు అధికారులకు ఆన్‌లైన్ శిక్షణ నిర్వహించారు.మొత్తం 195 మంది ఏఈఆర్ఓలు ఈ శిక్షణలో పాల్గొన్నారు. ఓటరు జాబితాల తయారీ, నవీకరణ, నిర్వహణ అంశాలపై విపులంగా అవగాహన కల్పించారు. అర్హులైన ప్రతి ఒక్కరిని ఓటరు జాబితాల్లో చేర్చడం, అనర్హుల పేర్లను తొలగించడం, వివరాల సవరణ వంటి అంశాలపై స్పష్టమైన మార్గదర్శకాలు అందించారు.÷ూబోయే ఎస్ఐఆర్‌ను సమర్థవంతంగా నిర్వహించేందుకు అవసరమైన సన్నాహకాలను సమయానికి పూర్తి చేయాలని సుదర్శన్ రెడ్డి అధికారులకు దిశానిర్దేశర చేశారు. ఓటరు జాబితాల స్వచ్ఛతను కాపాడటంలో

ఏఈఆర్ఓల పాత్ర అత్యంత కీలకమని ఆయన స్పష్టం చేశారు. న్నికల పక్రియను పారదర్శకంగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు ఈ శిక్షణ కార్యక్రమాలు దోహదం చేస్తాయని అధికారులు తెలిపారు.

# బెంగాల్ సర్ ప్రక్రియ ప్రహసనం

**పరస్పర విమర్శలు సాగడంపై దురదృష్టకరం**

**వివాదాల పరిష్కారానికి జ్యుడిషియల్ అధికారుల నియామకం**

**హైకోర్టుకు ఓటర్ల జాబితాల సవరణ పక్రియ పర్యవేక్షణ**

**సుప్రీంకోర్టు ధర్మాసనం సంచలన నిర్ణయం**

**న్యూఢిల్లీ :** ఓటర్ రోల్ క్లీన్-అప్ డ్రైవ్ విషయంలో పశ్చిమబెంగాల్ ప్రభుత్వం, ఎన్నికల కమిషన్ మధ్య పరసర్ప నిందారోణపలు చోటుచేసుకోవడం, ఎస్ఐఆర్ పక్రియపై సంక్లిష్ట పరిస్థితులు తలెత్తిన నేపథ్యంలో సుప్రీంకోర్టు శుక్రవారంనాడు సంచలన నిర్ణయం తీసుకుంది. ఓటర్ల జాబితాల సవరణపై దురదృష్టకరమైన విమర్శల ఆట కొనసాగుతోందని అత్యున్నత న్యాయస్థానం వ్యాఖ్యానించింది. ఓటర్ల జాబితాల సవరణ పక్రియను పర్యవేక్షించేందుకు న్యాయాధికారులను నియమించాలని కోల్‌కతా హైకోర్టును ఆదేశించింది. ఎస్ఐఆర్‌లో అభ్యంతరాలు, వివాదాలను జ్యుడిషియల్ ఆఫీసర్లు పరిష్కరిస్తారని పేర్కొంది. రాజ్యాంగ బద్ధ వ్యవస్థలైన రాష్ట్రం, ఎన్నికల కమిషన్ మధ్య ఆరోపణలు, ప్రత్యారోపణల పర్వం నడుస్తోంది. దీంతో ఎస్ఐఆర్ పక్రియ అభ్యంతరాలు, వివాదాల మధ్య చిక్కుకుంది' అని సీజేఐ సూర్యకాంత్ పేర్కొన్నారు. ఎస్ఐఆర్ కోసం పనిచేస్తున్న జిల్లా జడ్జి హోదాలో ఉన్న మాజీ న్యాయాధికారులను కూడా ఈ పక్రియ కోసం నియమించాలని, అసాధారణ పరిస్థితుల కారణంగా అసాధారణ ఉత్తర్వులు జారీ చేయాల్సి వచ్చిందని ఈ సందర్భంగా సుప్రీంకోర్టు వ్యాఖ్యానించింది. న్యాయాధికారుల నియామకం, బాధ్యతలకు సంబంధించి సమగ్ర ప్లాన్ కోసం హైకోర్టు ప్రధాన న్యాయమూర్తితో శనివారంనాడు సమావేశం కావాలని ఎన్నికల కమిషనర్, చీఫ్ సెక్రటరీ, పోలీస్ చీఫ్, ఇతర ఉన్నతాధికారులను సుప్రీంకోర్టు ఆదేశించింది. జ్యుడిషియల్ ఆఫీసర్లు జోక్యం చేసుకోవాల్సిన పరిస్థితిని సృష్టించడంపై సుప్రీంకోర్టు తీవ్ర వ్యాఖ్యలు వేసింది. 'రాష్ట్ర ప్రభుత్వం సహకారం అందిస్తుందని ఆశించాం. అయితే కమ్యూనికేషన్ విషయంలో వ్యవహరించే తీరు ఇదేనా? ఫిబ్రవరి 9వ తేదీ ఆదేశాలకు ఫిబ్రవరి 17న స్పందించారు. 8,500 ఆఫీసర్లను పంపామంటారు. మేము మైక్రో అబ్జర్వర్లం కాదు. ఈ వ్యవహారం మాకు తీవ్ర అంసతృప్తిని కలిగిస్తోంది. రాష్ట్రాలు సహకరిస్తాయని మేము భావిస్తాం. మాకు ప్రైవేటు వివరణలు అవసరం లేదని సీజేఐ అన్నారు. ఎస్ఐఆర్‌పై జరుపుతున్న పోరాటాన్ని ముఖ్యమంత్రి మమతాబెనర్జీ ఇటీవల ఢిల్లీకి తీసుకువెళ్లారు. ఎన్నికల కమిషన్ ఉన్నతాధికారులతో సమావేశానంతరం బహిరంగంగానే ఆమె హెచ్చరికలు చేశారు. ఎన్నికల కమిషన్ ముందు లక్షలాది మంది బాధితులను పెరేడ్ చేయిస్తామన్నారు. మమతా బెనర్జీ తప్పుడు ఆరోపణలు చేస్తున్నారంటూ ఈసీ మండిపడింది. ఎన్నికల అధికారులు ఎంతో సంయమనంతో గౌరవంతో ఆమెతో మాట్లాడినట్టు తెలిపింది. అయితే బెంగాల్ ఓటర్ల జాబితా క్లీనప్ పేరుతో నిజమైన ఓటర్లను జాబితా నుంచి మినహాయించారని మమతా బెనర్జీ ఆరోపించారు. బీజేపీ పాలిత రాష్ట్రమైన అస్సాంలో ఎందుకు ఎస్ఐఆర్ పక్రియ నిర్వహించలేదని నిలదీశారు. ఎన్నికల సంఘం బీజేపీ ఏజెంట్‌గా వ్యవహరిస్తోందని తప్పుపట్టారు.

# బ్రిటన్‌లో ఎప్‌స్టీన్ సెక్స్ రాకెట్‌పై తీవ్ర దుమారం

**మాజీ యువరాజు ఆండ్రూ సమక్షంలోనే బాలికకు కరెంట్ షాక్**

**లండన్ :** ఎప్‌స్టీన్ సెక్స్ రాకెట్ బ్రిటన్‌లో తీవ్ర దుమారం రేపుతోంది. ఈ వ్యవహారంలో ఆ దేశ రాజ కుటుంబానికి చెందిన మాజీ యువరాజు ఆండ్రూ మౌంట్‌బాటెన్- విండ్సర్‌ను పోలీసులు అరెస్టు చేసిన సంగతి తెలిసిందే. తాజాగా ఆయన గురించి మరిన్ని ఆరోపణలు బయటకు వచ్చాయి. బ్రిటన్ మీడియా కథనాల ప్రకారం.. ఆరు నుంచి ఎనిమిది సంవత్సరాల వయసున్న ఓ బాలికకు సెక్స్ రాకెట్ నేరస్థుడు ఎప్‌స్టీన్ ఎలక్ట్రిక్ షాక్ ఇచ్చి హింసించాడని, అప్పుడు ఆండ్రూ అక్కడే ఉన్నాడని ఆ కథనాలు పేర్కొన్నాయి. ఆ బాలికను టేబుల్‌పై బంధించి ఈ అరాచకానికి పాల్పడ్డారని ఓ గుర్తుతెలియని వ్యక్తి సమాచారమిచ్చారు. ఈ ఆరోపణలు ఎఫ్‌బీఐ పత్రాల్లో ఉన్నాయి. ఈ ఘటన బ్రిటన్‌లోని ఫ్రాగ్మోర్ కాటేజ్‌లో జరిగిందని ఆ కథనాలు వెల్లడించాయి. అయితే ఆండ్రూ మాత్రం తనపై వచ్చిన ఈ ఆరోపణలను ఎప్పటికప్పుడు ఖండించారు. 1994 నుంచి 1996 మధ్యలో హ్యూమన్ ట్రాఫికింగ్, మైనర్ బాలికపై లైంగిక వేధింపుల ఆరోపణల గురించి అవగాహన ఉందని సర్రే పోలీసులు వెల్లడించారు. అయితే దానిపై తమకు ఎలాంటి ఫిర్యాదు రాలేదని చెప్పారు. తమ వద్ద ఉన్న సమాచారం ప్రకారం.. ఈ రెండు ఘటనలకు సంబంధం లేదని పేర్కొన్నారు. అయితే ప్రస్తుత ఆరోపణలకు సంబంధించి ఎవరివద్ద అయినా సమాచారం ఉంటే తమకు రిపోర్ట్ చేయాలని కోరారు. కాగా.. అమెరికాలో లైంగిక నేరాలకు పాల్పడిన జెఫ్రీ ఎప్‌స్టీన్‌తో సంబంధాలు పెట్టుకోవడమే కాకుండా.. అధికార దుర్వినియోగానికి పాల్పడిన ఆరోపణలపై ఆండ్రూను గురువారం పోలీసులు అదుపులోకి తీసుకున్న సంగతి తెలిసిందే. కొన్ని గంటలు విచారించిన అనంతరం ఆయన విడుదలయ్యారు. అయితే ప్రస్తుతానికి ఆయనపై ఎలాంటి అభియోగాలు మోపలేదు.

# బాలీవుడ్ నటుడు రణ్‌వీర్ సింగ్‌కు బెదిరింపులు

**10కోట్లు డిమాండ్ చేసిన బిష్ణోయ్ గ్యాంగ్**

**ముంబై :** బాలీవుడ్ నటుడు రణ్‌వీర్ సింగ్‌కు బెదిరింపులు వచ్చాయి. 10 కోట్లు ఇవ్వాలని లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్ నుంచి బెదిరింపు వచ్చినట్లు తెలుస్తోంది. అమెరికాలో రిజిస్టర్ అయిన ఫోన్ నెంబర్ నుంచి వాయిస్ నోట్ రూపంలో బెదిరింపు వచ్చిందని ఓ మీడియా కథనం పేర్కొన్నది. ఈ కేసులో ముంబై పోలీసులు దర్యాప్తు మొదలుపెట్టారు. క్రైం బ్రాంచ్ నేతృత్వంలో దర్యాప్తు మొదలైంది. నెంబర్ ఎక్కడిదో కనుక్కొనేందుకు అమెరికా భద్రతా సిబ్బందితో పోలీసులు టచ్‌లో ఉన్నారు. బెదిరింపులకు పాల్పడిన వారిని గుర్తించే పనిలోపడ్డారు. సాంకేతిక ఆధారాల కోసం అధికారులు వెతుకుతున్నారు. కాల్ డేటా రికార్డులు, డిజిటల్ ఆనవాళ్లను పరిశీలిస్తున్నారు. ముందస్తు జాగ్రత్తగా బాలీవుడ్ స్టార్ రణ్‌వీర్ సింగ్‌కు భద్రతను పెంచనున్నారు. గతంలో కూడా లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్ బెదిరింపులకు పాల్పడింది. ఆ గ్యాంగ్ అనేక మంది సెలబ్రిటీలను బెదిరించిన దాఖాలు ఉన్నాయి.

# భారత పౌరులకు వీసా సర్వీసుల పునరుద్ధరణ

**బంగ్లాదేశ్ ప్రభుత్వం కీలక నిర్ణయం**

**న్యూఢిల్లీ :** ఇండియాతో సంబంధాల పునరుద్ధరణ దిశగా తారిఖ్ రెహ్మాన్ సారథ్యంలోని బంగ్లాదేశ్ ప్రభుత్వం తొలి అడుగు వేసింది. భారతీయ పౌరులకు వీసా సర్వీసులను ఢిల్లీలోని బంగ్లాదేశ్ హై కమిషన్ శుక్రవారంనాడు పునరుద్ధరించింది. దీంతో రెండు నెలలుగా నిలిచిపోయిన వీసా సర్వీసులు తిరిగి ప్రారంభమయ్యాయి. బీఎన్‌పీ నేత తారిఖ్ రెహ్మాన్ బంగ్లాదేశ్ ప్రధానిగా పదవీ బాధ్యతలు చేపట్టిన మూడు రోజుల తర్వాత ఈ కీలక పరిణామం చోటుచేసుకుంది. బంగ్లాదేశ్‌లోని అన్ని వీసా సర్వీసులను త్వరలోనే పునరుద్ధరిస్తున్నట్టు సీనియర్ ఇండియన్ కాన్సులర్ అధికారి న్యూఢిల్లీలో గురువారంనాడు ప్రకటించారు. ఈ క్రమంలో భారతీయ పౌరులకు వీసా సర్వీసులను ఢిల్లీలోని బంగ్లాదేశ్ హై కమిషన్ శుక్రవారంనాడు పునరుద్ధరించింది. కొద్దికాలం క్రితం భారత వ్యతిరేక యువనేత షరీఫ్ ఒస్మాన్ హదీ హత్యకు గురికావడం బంగ్లాదేశ్‌లో తీవ్ర ఉద్రిక్తతలకు దారితీసింది. హదీ హత్యానంతరం హిందూ మైనారిటీలపై దాడులు, హత్యాకాండలు చోటుచేసుకున్నాయి. దీంతో ఇరుదేశాల మధ్య సంబంధాలు క్షీణించాయి. గత డిసెంబర్ నుంచి భారత్-బంగ్లా మధ్య వీసా సర్వీసులు నిలిచిపోయాయి. అయితే యూనస్ తాత్కాలిక ప్రభుత్వం తప్పుకోవడం, ప్రజాస్వామ్యబద్ధంగా తారిఖ్ రెహ్మాన్ ఎన్నికకావడంతో భారత్-బంగ్లా మధ్య సంబంధాల పునరుద్ధరణకు సానుకూల సంకేతాలు వెలువడుతున్నాయి.

# భారత్ కోసం ఏఐని అభివృద్ధి చేయాలి

**మాతృభాషలో ఉన్నత విద్యకు వినియోగించాలి**

**ఏఐకు గ్లోబల్ హబ్ భారత్ ఎదగాలి**

**16 మంది ఏఐ, డీప్క్, స్టార్టప్ సీఈఓలకు ప్రధాని పిలుపు**

**సీఈఓలతో ఏడు ద్వైపాక్షిక సమావేశాల్లో పాల్గొన్న మోడీ**

**ఏఐకు అనుకూలంగా భారత్ ఉందంటూ సీఈఓల ప్రశంసలు**



**న్యూఢిల్లీ:** ఏఐ సాంకేతికతను భారతదేశ అవసరాలకు తగినట్లుగా అభివృద్ధి చేయాలని, వ్యవసాయం, పర్యావరణ పరిరక్షణ, మాతృభాషలో ఉన్నత విద్య ప్రోత్సాహం వంటి రంగాల్లో దాన్ని ఉపయోగించాలని ఏఐ, డీప్క్, స్టార్టప్ సీఈఓలకు ప్రధాని నరేంద్రమోడీ పిలుపునిచ్చారు. శుక్రవారమిక్కడ 16 మంది ఏఐ, డీప్టాక్, స్టార్టప్ సీఈఓలు, ఫౌండర్లతో రౌండ్ టేబుల్ సమావేశంలో ఆయన దర్లు ప్రదర్శించారు. వ్యవసాయం, పర్యావరణ పరిరక్షణ, పాల్గొన్నారు. తమ ఆలోచనలు, పనులను సీఈఓలు, ఫాం మాతృభాషలో ఉన్నత విద్య ప్రోత్సాహం వంటి రంగాల్లో ఏఐసాంకేతికతను ఎలా ఉప యోగించవచ్చో చర్చించారు. భారతదేశ ఏఐ ఎకోసిస్టమ్ చురుగ్గా, మద్దతు ఇచ్చేలా ఉంద ని స్టార్టప్ సీఈఓలు ప్రశంసిం చారు.

**అభివృద్ధి చెందుతున్న దేశాలకు సాధనం ఏఐ**

ఏఐ అనేది మానవ చరిత్ర లో అతి పెద్ద పరివర్త నల్లో ఒకటి. మనం ఏఐని శాసిం చాలి, ఏఐ మనల్ని కాదు. ఇది మానవ సామర్థ్యాన్ని గుణిం చే సాధ నం కావాలి, బెదిరింపు కాదు. గ్లోబల్ సౌత్క ఎ అభి వృద్ధి చెందుతున్న దేశాలకు ఏఐ శక్తివం తమైన సాధనంగా మారాలి. ఇదిసమ్మిళిత, విశ్వసనీయ త, అభివృద్ధికి చోదకంగా ఉండాలి అని ప్రధాని అన్నారు.



**మానవ కేంద్రీకృతంగా ఏఐ**

ఆ తర్వాత పాల్గొన్న ఏడు ద్వైపాక్షిక సమావేశాల్లో (ఓపెన్ఏఐ సీఈఓ సామ్ ఆల్ట్మాన్, క్వాల్కా మ్ సీఈఓ క్రిస్టియానో అమోన్ వంటివా రితో) ఏఐలో సహకారం, సెమీకండక్టర్లు, టెక్ సప్లై చైన్, ద్వైపా క్షిక సంబంధాలు వంటి అంశాలపై మోడీ చర్చించారు. ఈ సమావేశా ల్లో ఏఐని మానవ కేంద్రీ కృతంగా, బాధ్యతాయు తంగా అభివృద్ధి చేయాలనే ఆయన దృక్పథం ప్రతిబింబిం చింది.

**ఏఐ యుగంలోకి ప్రపంచం**

ఏఐ, మానవులు, ఇంటెలిజెంట్ సిస్టమ్లు కలిసి సృష్టించడం, పనిచేయడం, అభివృద్ధి చెందడం జరిగే యుగంలోకి ప్రపంచం అడుగుపెడుతోం దని, ఏఐని ప్రపంచం మేలు కోసం ఉపయోగించాలని, మానవ త్వానికి సేవ చేసేలా రూపొందించా లని ప్రధాని పిలుపునిచ్చారు.

**ఏఐకు గ్లోబల్ హబ్గా భారత్**

ఏఐకు గ్లోబల్ హబ్ గా భారతదేశం ఎదగా లని, య-ువత, ఇన్నోవేషన్, సమ్మిళిత త్వంతో ముందుకు సాగాలని మోడీ అన్నారు. ఈ చర్చలు భవిష్యత్తుముఖంగా, అవకాశాలను పెం పొందించే విధంగా ఉన్నాయని తెలిపారు. అలాగే మారి షస్ ప్రధాని నవీన్ రాములాం వంటి నాయకులతో కూడా ప్రధాని సమావేశమయ్యారు.

# ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్ వద్ద అనూహ్య ఘటన

**చొక్కాలు విప్పి వీరంగం సృష్టించిన కాంగ్రెస్ కార్యకర్తలు**

**దేశప్రతిష్టను దిగజార్చే చర్య అన్న బీజేపీ**




**న్యూఢిల్లీ, :** ఢిల్లీలోని భారత్ మండపం వేదికగా జరుగుతున్న ఇండియా ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్ లో శుక్రవారంనాడు అనూహ్య సంఘటన చోటుచేసుకుంది. పలువురు యువజన కాంగ్రెస్ కార్యకర్తలు చొక్కాలు విప్పి వీరంగం చేశారు. అమెరికాతో వాణిజ్య ఒప్పందానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఏఐ సమ్మిట్ జరుగుతున్న ఒక హాలులో ఈ ఘటన చోటుచేసుకుందని, కొందరు గుంపుగా వేదిక వద్దకు చేరి చొక్కాలు విప్పి గాలిలో ఊపుతూ నినాదాలు చేశారని ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. కాగా, ఈ ఘటనకు సంబంధించి పలువురిని నిర్బంధంలోకి తీసుకున్నామని, భారత్ మండపంలోకి ఈ గ్రూప్ ఎలా ప్రవేశించిందనే దానిపై దర్యాప్తు జరుపుతున్నామని పోలీసులు తెలిపారు. కాంగ్రెస్ కార్యకర్తలు పాస్‌తో లోపలకు ప్రవేశించారా, క్యూఆర్ కోడ్‌తో లోపలకు వచ్చారా అనేది ఆరా తీస్తున్నారు. ఏఐ సదస్సులో యువజన కాంగ్రెస్ కార్యకర్తల ఆందోళనకు సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో ప్రస్తుతం వైరల్ అవుతున్నాయి. ఈ ఘటనను బీజేపీ ఐటీ విభాగం చీఫ్ అమిత్ మాలవీయ ఖండించారు. కాంగ్రెస్ చర్య దేశానికి సిగ్గుచేటని, చేసిన పనికి కాంగ్రెస్ సిగ్గుపడాలని అన్నారు. 'ఇది నేషనల్ షేమ్. టెక్నాలజీలో నాయకత్వం, ఇన్నొవేషన్‌కు పెద్దపీట వేస్తూ ప్రతిష్టాత్మక గ్లోబల్ ఏఐ సమ్మిట్‌కు భారత్ అతిథ్యం ఇస్తుంటే కాంగ్రెస్ పార్టీ అప్రతిష్టపాలు చేయాలనుకుంటోంది' అని అమిత్ మాలవీయ తప్పుపట్టారు. గ్లోబల్ టెక్నాలజీ పవర్‌హౌస్‌గా నిలిచేందుకు భారత్ కృషి చేస్తుంటే ఇలాంటి దుశ్చర్యలు దేశప్రయోజనాలకు భంగకరమని అన్నారు. రాజకీయంగా విభేదించడం ప్రజాస్వామిక హక్కు అని, అయితే అంతర్జాతీయంగా దేశ ప్రతిష్టను దెబ్బతీయడం తగదని అన్నారు.

# సిగరెట్ కాల్చ వద్దన్నందుకు ఆగ్రహం

**పెట్రోల బంక్‌లో అగ్గిపుట్టించి హంగామా**

**ఇద్దరు వ్యక్తుల అరెస్ట్**


**రాయ్‌పూర్ :** పెట్రోల్ బంకు వద్ద సిగరెట్ కాల్చేందుకు ఒక వ్యక్తి ప్రయత్నించగా, వద్దని పెట్రోల్ బంకు సిబ్బంది కోరడంతో. ఆగ్రహించిన ఆ వ్యక్తి పెట్రోల్ నింపుతున్న బైక్ ట్యాంకులోకి లైటర్ విసిరాడు. దీంతో మంటలు ఎగసిపడ్డాయి. ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. ఛత్తీస్‌గఢ్ రాజధాని రాయ్‌పూర్‌లో ఈ సంఘటన జరిగింది. ఫిబ్రవరి 18న రాత్రి 7:40 గంటల సమయంలో ఉర్లా ప్రాంతంలోని పెట్రోల్ బంకు వద్దకు ఇద్దరు వ్యక్తులు బైక్‌పై వచ్చారు. ఆ బైక్‌లో పెట్రోల్ నింపుతుండగా వెనుక కూర్చొన్న వ్యక్తి కిందకు దిగి సిగరెట్ వెలిగించేందుకు ప్రయత్నించాడు. గమనించిన పెట్రోల్ బంకు ఉద్యోగి సిగరెట్ కాల్చవద్దని అతడికి చెప్పాడు. ఆగ్రహించిన ఆ వ్యక్తి పెట్రోల్ నింపుతున్న బైక్ ట్యాంకులోకి లైటర్ విసిరాడు. దీంతో బైక్‌తో పాటు అక్కడ మంటలు ఎగసిపడ్డాయి. పెట్రోల్ బంకు ఉద్యోగి, బైక్‌పై ఉన్న వ్యక్తి భయంతో అక్కడి నుంచి పరుగెత్తారు. మరోవైపు పెట్రోల్ బంకు ఉద్యోగి ఆ వెంటనే అప్రమత్తమయ్యాడు. ఇంధనం సరఫరా నిలిపివేశాడు. అగ్నిమాపక పరికరంతో మంటలను ఆర్పివేశాడు. ఇంతలో పారిపోతున్న ఆ ఇద్దరు వ్యక్తులను బంకు సిబ్బంది పట్టుకున్నారు. పోలీస్ స్టేషన్‌కు ఫోన్ చేశారు. పోలీసులు అక్కడకు చేరుకున్న తర్వాత ఆ ఇద్దరిని అప్పగించారు. ఆ ఇద్దరు వ్యక్తులను ధర్మేంద్ర సింగ్, ఇమ్రాన్ ఖురైషిగా పోలీసులు గుర్తించారు. వారిని అరెస్ట్ చేశారు. వారి బైక్‌తో పాటు లైటర్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. నిందితులపై పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేసినట్లు పోలీస్ అధికారి వెల్లడించారు. కాగా, ఆ పెట్రోల్ బంకు వద్ద ఉన్న సీసీటీవీలో రికార్డైన ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది.

# ఏలియన్స్ గుట్టు బయటపెడతాం

**వాటికి సంబంధించిన ఫైళ్లను వెల్లడిస్తాం**

**అమెరికా అధ్యక్షుడు ట్రంప్ వెల్లడి**

**వాషింగ్టన్ :** అమెరికాలో ఏలియన్స్, యూఎఫ్ఓ లకు సంబంధించిన ప్రభుత్వ ఫైళ్లను విడుదల చేసే పక్రియను ప్రారంభించాలని ఆ దేశ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆదేశించారు. గ్రహాంతరవాసులు, గుర్తుతెలియని ఎగిరే వస్తువులకు సంబంధించిన రహస్య ఫైళ్లను గుర్తించి.. వాటిని బహిర్గతం చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. ట్రంప్ తీసుకున్న ఈ సంచలన నిర్ణయంతో గ్రహాంతర వాసుల ఉనికిపై దశాబ్ద కాలంగా సాగుతున్న అమెరికన్ల ఉత్కంఠకు తెరపడనుంది. ప్రజల్లో ఈ రహస్యాల పట్ల ఉన్న ఆసక్తిని తీర్చాలని భావించే ఈ నిర్ణయం తీసుకున్నట్టు తన ట్రూత్ సోషల్ వేదికగా ట్రంప్ పేర్కొన్నారు. యూఎస్ మాజీ ప్రెసిడెంట్ బరాక్ ఒబామా.. గ్రహాంతరవాసులు ఉన్నారని ఇటీవల ఓ పాడ్‌కాస్ట్‌లో వ్యాఖ్యానించడంతో ఈ వివాదం రాజుకుంది. దీనిపై ఒబామా నాడు మాట్లాడుతూ.. 'గ్రహాంతర వాసులు ఉన్నది నిజమే కావచ్చు. కానీ నేనెప్పుడూ వారిని చూడలేదు' అని అన్నారు. అమెరికాలోని ఏరియా 51లో వారిని దాచిపెట్టారనే ప్రచారంలో ఎలాంటి వాస్తవమూ లేదని ఆయన వ్యాఖ్యానించారు. తన పదవీ కాలంలో ఏలియన్స్ భూమిపై సంచరించినట్టు ఎలాంటి ఆధారాలూ లభించలేదని స్పష్టం చేశారు. అయితే.. ఈ సమాచారాన్ని ఒబామా బహిర్గతం చేయడాన్ని




తప్పుబట్టారు ట్రంప్. క్లాస్గి÷డ్ సమాచారాన్ని బయటపెట్టి ఒబామా పెద్ద తప్పుచేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వైరల్ అయిన ఒబామా 'ఏరియా 51' వ్యాఖ్యలను ట్రంప్ ఉదహరిస్తూ.. 'ఏలియన్స్‌లో ఎవరున్నారో నిజంగా నాకు తెలియదు. కానీ ప్రభుత్వం వద్దనున్న సమాచారాన్ని మాత్రం బయటపెడతాను' అని ట్రంప్ పేర్కొన్నారు. అయితే.. గ్రహాంతర సాంకేతికతకు సంబంధించి తమ వద్ద ఎలాంటి ఆధారాలూ లభించలేదని 2024 మార్చిలో పెంటగాన్ ఓ నివేదికలో పేర్కొంది. రెండో ప్రపంచ యుద్ధం అనంతరం.. వాటికి సంబంధించిన సమాచారమేమీ లేదని.. ఆకాశంలో కనిపించిన వింత వస్తువులు సహజమైనవి కావచ్చని స్పష్టం చేసింది. కానీ దీనిపై ఇప్పుడు ట్రంప్ సెక్రటరీ ఆఫ్ వార్ సహా ఇతర ఏజెన్సీ సంస్థలను రంగంలోకి దింపి ఈ రహస్య పక్రియను ఛేదించేందుకు యత్నించడం చర్చనీయాంశమైంది. అయితే.. ఈ రహస్య పత్రాలను ప్రజల ముందుకు తీసుకువస్తారా లేదా అనే విషయమై ఎలాంటి స్పష్టతనివ్వలేదు ట్రంప్. ఈ ్గ÷ళ్లైలో అత్యంత సంక్లిష్టమైన, ఆసక్తికరమైన, ముఖ్యమైన విషయాలకు సంబంధించిన సమాచారం ఏది ఉన్నా బహిర్గతం చేయాలని అధికారులను ఆదేశించారు. ఏది ఏమైనా ట్రంప్ తాజా నిర్ణయంతో.. అంతరిక్షంలో ఉన్న ఇతర జీవుల ఉనికిపై అమెరికా ప్రభుత్వ అధికారిక వైఖరి ఏంటనే దానిపై స్పష్టత వచ్చే అవకాశం ఉంది. దీంతో ఎన్నో ఖగోళ విషయాలు బయటకు వస్తాయని, చాలా మందికి అంతుచిక్కని ప్రశ్నలకు సమాధానం లభించనుందని శాస్త్రవేత్తల్లో ఆసక్తి నెలకొంది.


# సూపర్ 8 కోసం టీం ఇండియా భారీ మార్పులు!




టీ' 20 ప్రపంచ కప్ 2026లో సూపర్ 8 దశ పోటీ ఫిబ్రవరి 21న ప్రారంభమవుతుంది. తదుపరి దశకు చేరుకునే ఎనిమిది జట్లను నాలుగు జట్లు చొప్పున రెండు గ్రూపులుగా విభజించారు. టీం ఇండియా తన నాలుగు మ్యాచ్‌ల్లోనూ గెలిచి గ్రూప్ దశలో అగ్రస్థానంలో నిలిచింది. సూర్యకుమార్ యాదవ్ కెప్టెన్సీలో, టీం ఇండియా స్పష్టంగా బాగా రాణిస్తోంది, కానీ ఖూూ, నెదర్లాండ్స్ వంటి జట్లు భారత బౌలింగ్ లోపాలను బహిర్గతం చేశాయి. ఇది కాస్త ఆందోళన కలిగిస్తోంది. గ్రూప్ దశలో, ఇషాన్ కిషన్ నుంచి వరుణ్ చక్రవర్తి, కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ వరకు అందరూ బాగా రాణించారు. అయితే, కొంతమంది ఆటగాళ్ళు అంచనాలను అందుకోలేకపోయారు. వారి ప్రదర్శన ఆధారంగా సూపర్ 8 నుంచి ఎలిమినేట్ అయ్యే అవకాశం ఉంది. వారిలో ముగ్గురు ఆటగాళ్ల పేర్లు ఎక్కువగా వినిపిస్తోంది. 2025లో అభిషేక్ శర్మ 859 పరుగులు చేశాడు. అదే బ్యాట్స్‌మన్ 2026 ు20 ప్రపంచ కప్‌లో మొదటి మూడు ఇన్నింగ్స్‌లలో తన ఖాతా తెరవడంలో విఫలమయ్యాడు. దీంతో ఏం జరుగుతోందనే అనుమానం చాలా మందిలో కనిపిస్తోంది. ప్రపంచ కప్‌లో అభిషేక్ శర్మ ఇప్పటికే 0 పరుగులకే హ్యాట్రిక్ అవుట్‌లను సాధించాడు. గ్రూప్ దశ కంటే సూపర్ 8 దశ చాలా కఠినంగా ఉంటుంది. జట్టుకు గట్టి సవాల్‌గా మారనుంది. అభిషేక్ పేలవమైన ఫామ్ టీమ్ ఇండియా ప్రపంచ కప్ గెలవాలనే ఆశలకు ఆటంకం కలిగించక ముందే అతన్ని ప్లేయింగ్ 11 నుంచి తొలగించే అవకాశం ఉంది.గ్రూప్ దశలో రింకు సింగ్ నాలుగు మ్యాచ్‌లు కూడా ఆడాడు. USAతో జరిగిన మ్యాచ్‌లో, అతను 14 బంతుల్లో కేవలం 6 పరుగులు మాత్రమే చేయగలిగాడు. అప్పటి నుంచి అతను మూడు ఇన్నింగ్స్‌లలో 6, 4, 4 బంతులను ఎదుర్కొన్నాడు. అతనికి ఎక్కువగా 7 స్థానంలో బ్యాటింగ్‌కు వస్తున్నాడు. కానీ వాషింగ్టన్ సుందర్ రాకతో, రింకును ప్లేయింగ్ ఎలెవన్ నుంచి తొలగించవచ్చు. రింకు ఎక్కువ బంతులు ఆడలేదు, కాబట్టి అతను పెద్దగా ప్రభావం చూపలేకపోయాడు. అయితే, వాషింగ్టన్ సుందర్ బ్యాటింగ్‌లో కూడా ఇలాంటి పాత్ర పోషించగలడు, అతని రాక బౌలింగ్ విభాగాన్ని పటిష్టం అవుతుంది. అర్ష్‌దీప్ సింగ్ ఆడతాడా లేదా కొత్త ఆటగాడు ఆడతాడా అనేది పిచ్ పరిస్థితులపై ఆధారపడి ఉంటుంది. శ్రీలంకలో పాకిస్థాన్‌తో జరిగిన మ్యాచ్‌లో, టీమ్ ఇండియా అర్ష్‌దీప్‌ను పక్కనపెట్టి, అదనపు స్పిన్నర్ కుల్దీప్ యాదవ్‌ను జట్టులోకి తీసుకుంది. ఇప్పటివరకు జరిగిన మ్యాచ్‌లు జస్ప్రీత్ బుమ్రా, హార్దిక్ పాండ్యా ఇద్దరు ప్రధాన పేసర్ల పాత్ర పోషిస్తున్నారని స్పష్టంగా చూపించాయి. భారత్ మొదటి సూపర్ 8 మ్యాచ్ నరేంద్ర మోడీ స్టేడియంలో జరుగుతుంది, కానీ రెండో మ్యాచ్ చెన్నైలో జరుగుతుంది. ఇక్కడ స్పిన్నర్లకు అనుకూలంగా ఉంటుంది. భారత జట్టులోకి అర్ష్‌దీప్‌ను డ్రాప్ చేసి అదనపు స్పిన్నర్‌ను జట్టులోకి తీసుకుంటే ఆశ్చర్యం లేదు.

## భారత్ సెమీస్ చేరదు

### పగటి కలలు కంటున్న పాక్ క్రికెటర్!




టీ20 వరల్డ్ కప్ 2026 కీలక దశకు చేరుకుంది. లీగ్ దశ ముగిసి సూపర్-8 సమరానికి తెరలేస్తున్న వేళ మైదానంలో ఆట కంటే ముందే మైండ్ గేమ్స్ మొదలయ్యాయి. చిరకాల ప్రత్యర్థి పాకిస్థాన్‌కు చెందిన మాజీ క్రికెటర్ మహ్మద్ ఆమిర్ టీమిండియాపై చేసిన కామెంట్స్ ఇప్పుడు సోషల్ మీడియాలో కార్చిచ్చు రేపుతున్నాయి. టీమిండియా సెమీఫైనల్‌కు చేరే అవకాశమే లేదంటూ ఆయన చేసిన జోస్యంపై క్రికెట్ అభిమానులు తీవ్రస్థాయిలో విరుచుకుపడుతున్నారు.లీగ్ దశలో టీమిండియా అజేయంగా నిలిచినప్పటికీ.. మహ్మద్ ఆమిర్ మాత్రం భారత బ్యాటింగ్ వైఫల్యాలనే ప్రధానంగా ప్రస్తావించారు. పాకిస్థాన్‌తో జరిగిన హై-వోల్టేజ్ మ్యాచ్‌లో మినహా, మిగిలిన లీగ్ మ్యాచ్‌ల్లో భారత టాపార్డర్ తడబడిందని ఆయన విమర్శించారు. అమెరికా, నమీబియా వంటి జట్లతో ఆడినప్పుడు కూడా బ్యాటింగ్ లైనప్ కుప్పకూలిందని.. ఇలాంటి ప్రదర్శనతో బలమైన జట్లు ఉండే సూపర్-8లో నెగ్గుకురావడం అసాధ్యమని ఆమిర్ అభిప్రాయపడ్డారు. "భారత్ సెమీస్ చేరదు.. ఇది రాసి పెట్టుకోండి" అంటూ ఆయన చేసిన వ్యాఖ్యలు అక్కసుతో కూడినవిగా కనిపిస్తున్నాయి.మహ్మద్ ఆమిర్ తన విశ్లేషణలో టీమిండియాను పక్కన పెట్టి, ఇతర జట్లకు ప్రాధాన్యత ఇచ్చారు. ప్రస్తుతం ఉన్న ఫామ్ ప్రకారం దక్షిణాఫ్రికా, వెస్టిండీస్ జట్లు అత్యంత ప్రమాదకరంగా ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. ఏ జట్టునైనా ఓడించే సత్తా ఈ రెండు జట్లకు ఉందని, గ్రూప్-1 నుంచి ఇవే సెమీస్‌కు వెళ్తాయని జోస్యం చెప్పారు. 2024 డిఫెండింగ్ ఛాంపియన్‌గా బరిలోకి దిగిన భారత్ కంటే, ఈ జట్లే నిలకడగా ఉన్నాయని అమీర్ వాదించడం గమనార్హం.భారత్ తన సూపర్-8 ప్రయాణంలో దక్షిణాఫ్రికా, వెస్టిండీస్ వంటి బలమైన జట్లను ఎదుర్కోవాల్సి ఉంది. మరోవైపు పాకిస్థాన్ తన గ్రూపులో న్యూజిలాండ్, ఇంగ్లాండ్ వంటి జట్లతో తలపడనుంది. లీగ్ దశలో పాక్‌పై ఘనవిజయం సాధించిన ఉత్సాహంలో ఉన్న టీమిండియా, మహ్మద్ ఆమిర్ కామెంట్స్‌ను పక్కన పెట్టి మైదానంలో సమాధానం చెప్పాలని కసిగా ఉంది. మహ్మద్ ఆమిర్ వ్యాఖ్యలపై భారత క్రికెట్ అభిమానులు సోషల్ మీడియా వేదికగా గట్టి కౌంటర్లు ఇస్తున్నారు. "ముందు మీ జట్టు సంగతి చూసుకోండి" అంటూ ఎద్దేవా చేస్తున్నారు. 2024 వరల్డ్ కప్ గెలిచినప్పటి నుంచి టీమిండియా వరుస విజయాలతో దూసుకుపోతోందని, పాక్ మాజీ క్రికెటర్ మహ్మద్ ఆమిర్ కేవలం అసూయతోనే ఇలా మాట్లాడుతున్నారని మండిపడుతున్నారు. ప్రపంచకప్ లాంటి మెగా టోర్నీలో డిఫెండింగ్ ఛాంపియన్‌ను తక్కువ అంచనా వేయడం అమీర్ అవివేకమని ఫ్యాన్స్ హెచ్చరిస్తున్నారు.



## గౌరవప్రదంగా వీడ్కోలు పలికిన కోచ్ జోనాథన్ ట్రోట్

ఆఫ్ఘనిస్తాన్ క్రికెట్‌ను ప్రపంచ వేదికపై ఓ శక్తివంతమైన జట్టుగా నిలబెట్టిన కోచ్ జోనాథన్ ట్రోట్ తన పదవీకాలాన్ని ముగించారు. టీ20 ప్రపంచ కప్ 2026లో ఆఫ్ఘనిస్తాన్ ప్రయాణం గ్రూప్ దశలోనే ముగిసినప్పటికీ.. కెనడాపై గెలుపుతో గౌరవప్రదంగా వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా నిర్వహించిన మీడియా సమావేశంలో ట్రోట్ తన మనసులోని మాటలను పంచుకుంటూ కన్నీటిపర్యంతమ య్యారు.తను కోచ్‌గా బాధ్యతలు స్వీకరించడం వెనుక ఉన్న కథను జోనాథన్ ట్రోట్ గుర్తుచేసుకున్నారు. "నిజానికి ఈ పదవి నాకంటే ముందు నా సహచరుడు గ్రాహం థోర్ప్‌కు దక్కాల్సింది. కానీ ఆయన ఆరోగ్య కారణాల దృష్ట్యా ఆ బాధ్యత తీసుకోలేకపోయారు. అలా అదృష్టవశాత్తూ 2022లో ఈ అవకాశం నా తలుపు తట్టింది. దాన్ని నేను పూర్తి ఉత్సాహంతో స్వీకరించాను. ఈ నాలుగేళ్ల ప్రయాణం నా జీవితంలో మర్చిపోలేనిది" అని జోనాథన్ ట్రోట్ పేర్కొన్నారు. మైదానంలో విజయాల కంటే, ఆటగాళ్ల వ్యక్తిగత జీవితాల్లో వచ్చిన మార్పులే తనకు ఎక్కువ సంతృప్తిని ఇచ్చాయని ట్రోట్ అన్నారు. "ఈ క్రికెట్ ద్వారా ఆటగాళ్లు తమ కుటుంబాల తలరాతలను మార్చుకో వడాన్ని దగ్గర నుంచి చూశాను. వారి జీవితాల్లో వచ్చిన సామాజిక, ఆర్థిక మార్పుల్లో నేను ఒక చిన్న భాగం కావడం నాకు దక్కిన గొప్ప గౌరవం. నేను ఈ ఆటను ఎంతలా ప్రేమిస్తున్నానో నా ఆటగాళ్లకు అర్థమైందని భావిస్తున్నాను." అని భావోద్వేగానికి గురయ్యారు.ప్రస్తుత ప్రపంచకప్ ప్రదర్శనపై స్పందిస్తూ.. దక్షిణాఫ్రికాతో జరిగిన మ్యాచ్‌ను ఆయన ప్రస్తావించారు. "దక్షిణాఫ్రికాతో జరిగిన మ్యాచ్‌లో మేము దురదృష్టవశాత్తూ ఓడిపోయాం. ఒకవేళ ఆ మ్యాచ్ గెలిచి ఉంటే సూపర్-8 సమీకరణాలు మరోలా ఉండేవి. ఏదేమైనా భవిష్యత్తులో ఈ జట్టు మరిన్ని విజయాలు సాధించాలని కోరుకుంటున్నాను" అని ఆకాంక్షించారు. జోనాథన్ ట్రోట్ కోచ్‌గా ఉన్న సమయంలోనే ఆఫ్ఘనిస్తాన్ క్రికెట్ స్వర్ణ యుగాన్ని చూసింది. 2023 వన్డే ప్రపంచకప్‌లో ఇంగ్లాండ్, పాకిస్థాన్‌లను ఓడించి సంచలనం సృష్టించింది. 2024 టీ20 ప్రపంచకప్‌లోఆస్ట్రేలియాపై చారిత్రాత్మక విజయం సాధించి తొలిసారి సెమీఫైనల్‌కు చేరింది. ఐసీసీ ర్యాంకింగ్స్‌లో అగ్రశ్రేణి జట్లను ఓడించి ప్రపంచ క్రికెట్‌లో తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంది.వచ్చినప్పుడు ఒక విదేశీయుడిగా వచ్చిన జోనాథన్ ట్రోట్, వెళ్లేటప్పుడు ప్రతి ఆఫ్ఘన్ క్రికెట్ అభిమాని గుండెల్లో ఒక హీరోగా నిలిచిపోయారు. కెనడాతో జరిగిన చివరి మ్యాచ్‌లో ఇబ్రహీం జద్రాన్ తన మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డును ట్రోట్‌కు అంకితం ఇవ్వడం, ఆయన పట్ల ఆటగాళ్లకు ఉన్న గౌరవానికి నిదర్శనం.

## పెద్ద జట్లకు జింబాబ్వే వార్నింగ్ బెల్స్!

క్రికెట్‌లో ఎప్పుడు ఏం జరుగుతుందో ఎవరూ ఊహించలేరు. ఒకప్పుడు పసికూనగా భావించిన జట్టు ఏకంగా ప్రపంచ విజేతలకే చుక్కలు చూపిస్తుంటే ఆ కిక్కే వేరుగా ఉంటుంది. ప్రస్తుత టీ20 వరల్డ్ కప్‌లో సరిగ్గా ఇదే సీన్ రిపీట్ అవుతోంది. గ్రూప్ స్టేజ్ మ్యాచులు మొదలైనప్పుడు జింబాబ్వే జట్టు సూపర్ 8కి వెళ్తుందని ఎవరు కూడా అంచనా వేసి ఉండరు. కానీ ఎవరి అంచనాలకు అందకుండా ఆ జట్టు అత్యుత్తమ క్రికెట్ ఆడుతూ సూపర్ 8కు దూసుకెళ్లింది. ఈ టోర్నీలో జింబాబ్వే జట్టు చూపించిన కసి, పోరాట పటిమ చూస్తుంటే ఇప్పుడు పెద్ద జట్లకు కూడా వణుకు మొదలైంది. అంతా అయిపోయింది! అనుకున్న కథను మళ్లీ మొదటి నుంచి రాస్తూ, సరికొత్త రికార్డులతో దూసుకుపోతున్న ఆ జట్టు ప్రస్థానం ఇప్పుడు క్రీడా ప్రపంచంలో హాట్ టాపిక్‌గా మారింది. జింబాబ్వే క్రికెట్ చరిత్రలో గత కొన్ని ఏళ్లు చాలా ఇబ్బందికరంగా సాగాయి. ముఖ్యంగా 2024 టీ20 వరల్డ్ కప్?కు కనీసం అర్హత కూడా సాధించలేకపోవడం ఆ జట్టు అభిమానులను తీవ్రంగా కలిచివేసింది. టీమ్ మేనేజ్?మెంట్?లో సరైన ప్రణాళికలు లేకపోవడం, జింబాబ్వే క్రికెట్ బోర్డులో చోటు చేసుకున్న కొన్ని ఆర్థిక పరమైన ఆరోపణలు జట్టు పర్ఫార్మెన్స్?పై భారీ ప్రభావాన్ని చూపాయి. సరైన వనరులు లేక, ఆటగాళ్ల మధ్య సమన్వయం కుదరక ఆ జట్టు ఒక దశలో పతనానికి చేరువైంది. కానీ ఆ ఒడుదొడుకుల నుంచి గుణపాఠం నేర్చుకున్న బోర్డు, తన వ్యూహాలను పూర్తిగా మార్చేసింది. పక్కా ప్రణాళికలతో ఆటగాళ్లలో ఆత్మవిశ్వాసాన్ని నింపి, ఈసారి వరల్డ్ కప్?కు అర్హత సాధించింది. అంతేకాకుండా ఈసారి టోర్నీ?లో ఎలాగైనా తమ సత్తా చాటాలని పట్టుదలతో బరిలోకి దిగింది.ఈసారి గ్రూప్ స్టేజ్?లో జింబాబ్వే ఆట తీరు చూస్తుంటే ప్రతి మూమెంట్?లోనూ గెలుపు కోసమే ఆడుతున్నట్లు అనిపించింది. గ్రూప్ దీలో బలమైన ప్రత్యర్థిగా ఉన్న ఆస్ట్రేలియా జట్టుకే దిమ్మతిరిగే స్ట్రోక్ ఇచ్చింది. ఆసీస్ లాంటి దిగ్గజ జట్టును ఓడించి టోర్నీ నుంచి ఇంటికి పంపడంలో జింబాబ్వే కీలక పాత్ర పోషించింది. అదేదో గాలివాటానికి వచ్చిన విజయం అనుకునేలోపే శ్రీలంకను చిత్తు చేసి మరో సంచలనం సృష్టించింది.శ్రీలంక జట్టు మంచి ఫామ్?లో ఉండటమే కాకుండా తమ సొంత గడ్డపై ఆడుతున్నా, జింబాబ్వే ఏ మాత్రం వెనక్కి తగ్గలేదు. ఇటీవల చివరి గ్రూప్ స్టేజ్ మ్యాచ్?లో లంక నిర్దేశించిన 179 పరుగుల భారీ లక్ష్యాన్ని 19.3 ఓవర్లలోనే ఛేదించి 6 వికెట్ల తేడాతో విజయం సాధించింది. ఈ వరుస విజయాలతో గ్రూప్? బీ లో ఒక్క ఓటమి కూడా లేకుండా టేబుల్ టాపర్?గా నిలిచి సూపర్ 8 దశకు సగర్వంగా దూసుకెళ్లింది. ఈ విజయాల్లో జింబాబ్వే కీలక ఆటగాళ్ల పాత్ర ఎంతో ఉంది. బ్యాటింగ్?లో బ్రయాన్ బెన్నెట్ నిలకడగా రానిస్తూ జట్టుకు వెన్నెముకలా నిలుస్తున్నాడు. శ్రీలంకతో జరిగిన మ్యాచులో 63 పరుగులతో కీలక ఇన్నింగ్స్ ఆడి జట్టును గెలిపించాడు. ఇక కెప్టెన్ సికందర్ రజా తన అనుభవంతో బ్యాటింగ్, బౌలింగ్?లో రాణిస్తూ లంకపై 45 పరుగులు చేసి ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ గా నిలిచాడు. బౌలింగ్ విభాగంలో బ్లెస్సింగ్ ముజర్బాని నిప్పులు చెరిగే బంతులతో ప్రత్యర్థులను వణికిస్తున్నాడు. శ్రీలంకపై కూడా ముజర్బాని 2 వికెట్లు తీసి తన సత్తా చాటారు. బ్రాడ్ ఎవాన్స్, రిచర్డ్ నగరావ వంటి బౌలర్లు కూడా పరిస్థితిని బట్టి వికెట్లు తీస్తూ ప్రత్యర్థి టీమ్స్‌ని కట్టడి చేస్తున్నారు. ఇప్పుడు టాప్ జట్లతో సూపర్ - 8 లో జింబాబ్వేకు అసలైన పరీక్ష ఎదురుకాబోతోంది. అయితే ఆ జట్టును ఇప్పుడు ఏ టీమ్ కూడా తక్కువ అంచనా వేసే పరిస్థితి లేదు. గ్రూప్ స్టేజ్?లో ప్రదర్శించిన పోరాట పటిమతో జింబాబ్వే ఇప్పుడు ఇతర జట్లకు వార్నింగ్ బెల్స్ మోగించింది. సూపర్ 8లో జింబాబ్వేతో తలపడనున్న టీమ్‌ఇండియా, సౌతాఫ్రికా, వెస్టిండీస్ వంటి జట్లు చాలా సీరియస్ గా ప్లాన్ చేసుకుంటున్నాయి. ఏ మాత్రం లైట్ తీసుకున్నా జింబాబ్వే మరోసారి షాక్ ఇచ్చే అవకాశం ఉంది. పరిస్థితిని బట్టి తమ ఆటను మార్చుకుంటూ, తడబడకుండా ఆడుతున్న జింబాబ్వే ఇప్పుడు టోర్నీలో మోస్ట్ డేంజరస్ టీమ్?గా మారిపోయింది. సెమీస్ బెర్త్ కోసం జరిగే పోరులో జింబాబ్వే ఏ పెద్ద జట్టును ఇంటికి పంపిస్తుందో అని అందరూ ఉత్కంఠగా ఎదురుచూస్తున్నారు. ఈ మూడు మ్యాచుల్లో జింబాబ్వే గనుక తమ ఫామ్?ను కొనసాగిస్తే సెమీ ఫైనల్స్?కు చేరి కొత్త రికార్డు సృష్టించడం ఖాయం. ఏదేమైనా జింబాబ్వే ప్రయాణం ఈ వరల్డ్ కప్?కే హైలైట్?గా నిలిచింది. మరి సూపర్ 8 లో ఈ పసికూన ఇంకెన్ని సంచలనాలు సృష్టిస్తుందో వేచి చూడాలి.




## కోచ్‌తో పాక్ కెప్టెన్ వాగ్వాదం

టీ20 వరల్డ్ కప్ 2026లో నమీబియాతో జరిగిన మ్యాచ్ సందర్భంగా పాకిస్థాన్ కెప్టెన్ సల్మాన్ ఆఘా డగౌట్‌లో ఆగ్రహానికి గురైన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. వీడియోలో ఆఘా ఏదో విషయంపై కోపంతో బాటిల్ విసిరేయడం కనిపించగా, అతడి పక్కనే బాబర్ ఆజమ్, హెడ్ కోచ్ మైక్ హెస్సన్ నిలబడి ఉన్నారు. ఆఘా ఆగ్రహానికి కారణం ఏమిటన్నది ఇప్పటికీ స్పష్టంగా తెలియరాలేదు. అయితే, ఆ సమయంలో హెస్సన్ ఆశ్చర్యానికి గురై, ఆఘాకు శాంతంగా ఉండాలని సూచించినట్లు వీడియోలో కనిపిస్తోంది. ఆ మాటలకు ఆఘా తల ఊపుతూ అంగీకరించినట్లు తెలుస్తోంది. ఈ వీడియోపై స్పందించిన మాజీ భారత క్రికెటర్ ప్రియాంక్ పంచాల్.. ఇది ఎంతో "బాధాకరం"గా అభివర్ణించాడు. విదేశీ కోచ్‌లతో పాకిస్థాన్ జట్టుకు ఉన్న సంస్కృతి, వ్యవహారశైలి పట్ల కూడా ఆయన ప్రశ్నలు సంధించాడు. "మైక్ హెస్సన్, సల్మాన్ ఆఘా వాగ్వాద వీడియో బాధాకరం. హెస్సన్ ఇటీవలి కాలంలో అత్యంత చురుకైన క్రికెటర్లలో ఒకరు. అవసరమైన గౌరవం ఇవ్వలేని పరిస్థితుల్లో పాకిస్థాన్ ఆర్థర్, కిర్‌స్టెన్, గిల్లెస్పీ లాంటి అనుభవజ్ఞులైన విదేశీ కోచ్‌లను ఎందుకు తీసుకుంటోంది?" అని పంచాల్ 'ఎక్స్'లో రాసుకొచ్చాడు. మ్యాచ్ విషయానికి వస్తే, పాకిస్థాన్ నమీబియాపై 102 పరుగుల భారీ తేడాతో విజయం సాధించి టీ20 వరల్డ్ కప్ సూపర్-8 దశకు అర్హత సాధించింది. తప్పనిసరిగా గెలవాల్సిన ఈ మ్యాచ్‌లో ఓపెనర్ సాహిబ్‌జాదా ఫర్హాన్ 58 బంతుల్లో అజేయంగా 100 పరుగులు చేసి రికార్డుల్లోకి ఎక్కాడు. టీ20 వరల్డ్ కప్ మ్యాచ్‌లో సెంచరీ సాధించిన రెండో పాకిస్థాన్ బ్యాట్స్‌మన్‌గా నిలిచాడు. అతడి ఇన్నింగ్స్‌లో 11 ఫోర్లు, 4 సిక్సర్లు ఉన్నాయి. ఫర్హాన్ సెంచరీతో పాకిస్థాన్ 3 వికెట్లకు 199 పరుగులు చేసింది. అనంతరం నమీబియాను 97 పరుగులకే ఆలౌట్ చేసి తదుపరి దశకు దూసుకెళ్లింది.మ్యాచ్ అనంతరం కెప్టెన్ సల్మాన్ ఆఘా మాట్లాడుతూ, "ఇది సంపూర్ణ ప్రదర్శన. పవర్‌ప్లేలో, మధ్య ఓవర్లలో కూడా బాగా బ్యాటింగ్ చేశాం. ఫర్హాన్ కొంతకాలంగా మంచి ఫామ్‌లో ఉన్నాడు. అతడు సెంచరీ చేయడం ఆనందంగా ఉంది. మేం మంచి క్రికెట్ ఆడుతున్నాం. మన వద్ద నాణ్యమైన స్పిన్నర్లు, బ్యాటింగ్ చేయగల ఆల్‌రౌండర్లు ఉన్నారు. శ్రీలంకలో ఇలాంటి స్పిన్నర్లు ఉంటే పేస్ బౌలింగ్ గురించి ఎక్కువగా ఆందోళన అవసరం లేదు," అని అన్నారు.



# ముంబైలో ఉండి.. చెన్నై నుంచి ఫుడ్ ఆర్డర్ పెట్టా

## కపుల్ ఫ్రెండ్లీ మరో గీతాంజలి అంటూ ప్రభాస్ కితాబు

నటుడు ప్రభాస్ ఫుడ్ లవర్...ఆయన వెరైటీ ఫుడ్ ఇష్టపడతారు. అందరికీ నా ఫుడ్ గురించి తెలుసుకోవాలని ఉంటుంది. మీకో ఆసక్తికర విషయం చెబుతాను. నేను అప్పుడప్పుడు వేరే రాష్ట్రాల నుంచి ఫుడ్ ఆర్డర్ పెడతాను. 'ఆదిపురుష్' షూటింగ్ ముంబయిలో జరిగేటప్పుడు చెన్నై నుంచి ఫుడ్ ఆర్డర్ పెట్టా. టీమ్ అందరూ షాక్ అయ్యారు. ఫ్లైట్‌లో ఆర్డర్ తీసుకొచ్చిన వ్యక్తి నా దగ్గరకు వచ్చి మీరు మాములు వాళ్లు కాదండీ' అంటూ చేసిన కామెంట్స్‌ను ప్రభాస్ గుర్తుచేసుకున్నారు. 'కపుల్ ఫ్రెండ్లీ' చూసి ఆ ఫీల్ నుంచి బయటకు రావడానికి చాలాసేపు పట్టిందని అగ్రనటుడు ప్రభాస్ అన్నారు. చివరి 20 నిమిషాలు మరో స్థాయిలో ఉందని ప్రశంసించారు. తాజాగా ఈ మూవీ టీమ్ ప్రభాస్‌ను కలిసింది. ఆ చిత్ర బృందంతో ప్రభాస్ కొన్ని ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. విజయవాడ పునుగులు అంటే తనకు ఇష్టమని చెప్పారు. నేను అభిమానుల కోసం సంవత్సరానికి మూడు, నాలుగు సినిమాల్లో నటిస్తున్నాను. కానీ, ఒక్కటే విడుదలవుతోంది. నాకు 'గీతాంజలి' అంటే చాలా ఇష్టం. అందరూ నాకు యాక్షన్ చిత్రాలంటే ఇష్టమనుకుంటారు. నాకు అన్ని జానర్‌ల పైనా ఆసక్తి ఉంది. ప్రత్యేకించి మణిరత్నం అభిమానిని అంటూ 'కపుల్ ఫ్రెండ్లీ' చూసినప్పుడు నాకు 'గీతాంజలి' చూస్తున్న ఫీల్ కలిగింది. అందుకే నాలుగు సార్లు చూడాలని నిర్ణయించుకున్నానన్నారు. పూరి జగన్నాథ్‌లా ఎవరూ రాయలేరు. ఆయన 'బుజ్జిగాడు' కథ చెప్పినప్పుడు ఆశ్చర్యపోయాను. ఎలా చేయాలి అని టెన్షన్ వచ్చింది. తర్వాత ఆయన దర్శకత్వంలో 'ఏక్ నిరంజన్' చేశా. ఆయనలా డైలాగులు రాసేవాళ్లు ప్రపంచంలోనే లేరు. ఆయనది ఒక ప్రత్యేకమైన శైలి. నా సినిమాల్లో కాస్ట్యూమ్స్ కూడా డిఫరెంట్‌గా ఉండేలా చూస్తాను అన్నారు. మీ దృష్టిలో ప్రేమంటే ఏంటి?' అని హీరోయిన్ మానస వారణాసి అడగ్గా.. పర్సనల్ క్వశ్చన్ కదా అంటూ ప్రభాస్ నవ్వులు పూయించారు. లవ్ అనగానే ప్రస్తుతానికి 'కపుల్ ఫ్రెండ్లీ' గుర్తొస్తుందన్నారు. ఈ సినిమా చూశాక ప్రేమలో పడాలని ఉందన్నారు. హీరో సంతోశ్ శోభన్ అడిగిన వెంటనే.. అతడికి ఫోన్ నంబరు ఇచ్చారు. ఈ మూవీ బ్యాక్‌డ్రాప్ గురించి ప్రభాస్ మాట్లాడుతూ.. చెన్నైలో తాను గడిపిన రోజులు గుర్తుచేసుకున్నారు. ప్రభాస్‌కు హిట్ ఇచ్చిన 'వర్షం' డైరెక్టర్ శోభన్ తనయుడే ఈ సంతోశ్.



# ఉస్తాద్ నుంచి 22న మరో సాంగ్ విడుదల

గబ్బర్‌సింగ్' తర్వాత పవన్ కల్యాణ్ - డైరెక్టర్ హరీశ్ శంకర్ కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న సినిమా 'ఉస్తాద్ భగత్‌సింగ్'. మార్చి 26న ఈ చిత్రం విడుదల కానున్న సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా చిత్ర బృందం ప్రమోషన్స్‌లో జోష్ పెంచింది. ఇప్పటికే ఓ పాటను రిలీజ్ చేయగా.. తాజాగా 'ఆరా ఆఫ్ ఉస్తాద్' సాంగ్ ప్రోమోను పంచుకుంది. పూర్తిపాటను ఈ నెల 22న విడుదల చేయనుంది. విజువల్స్, మ్యూజిక్‌ని బట్టి ఈ సాంగ్ పవర్‌ఫుల్‌గా ఉండనున్నట్లు తెలుస్తోంది.





# యశ్ టాక్సిక్ టీజర్ విడుదల

యశ్ హీరోగా గీతూ మోహన్‌దాస్ దర్శకత్వంలో తెరకెక్కుతోన్న చిత్రం 'టాక్సిక్'. 'ఫెయిరీటేల్ ఫర్ గ్రోన్‌అప్స్' అనేది ఉప శీర్షిక. ఇందులో యశ్‌తో పాటు అయిదుగురు హీరోయిన్లు కీలక పాత్రలు పోషిస్తున్నారు. నదియా పాత్రలో కియారా కనిపించనుండగా హ్యూమా ఖురేషీ ఎలిజబెత్‌గా, నయనతార గంగ పాత్రలో, రెబెకాగా తారా సుతారియా, మెలిసా అనే పాత్రలో రుక్మిణి వసంత్ ఆకట్టుకోనున్నారు. మార్చి 19న ఈ సినిమా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో తాజాగా దీని టీజర్‌ను విడుదల చేశారు. విరోధం పెట్టుకొని బతకలేవు.. పట్టుదల వదిలేయ్ అనే డైలాగులతో మోస్ట్ వైలెంట్‌గా రాయాపాత్రలో యశ్ కనిపించారు.

# రప్ఫాడించేస్తోన్న కీర్తి సురేష్!

టాలీవుడ్ లో కీర్తి సురేష్ జర్నీ ఎలా ప్రారంభమై ఎలాంటి టర్నింగ్ లు తీసుకుందో చెప్పాల్సిన పనిలేదు. -మహానటి- తర్వాత కెరీర్ ఒకలా సాగుతుందనుకుంటే? అందుకు భిన్నంగా ప్రయాణం మందుకు సాగింది. కేవలం డీసెంట్ పాత్రలతో ప్రేక్షకులకు దగ్గరవ్వాలనుకున్న అమ్మడి స్ట్రాటజీ కొంత వరకూ వర్కౌట్ అయింది. కానీ ఇలాగే కొనసాగితే మొదటికే ముప్పు వస్తుందని భావించిన అమ్మడు ఒక్కసారిగా ట్రాక్ మార్చేసింది. వడి వడిగా గ్లామర్ పాత్రల వైపు అడుగులు వేసింది. అదే సమయంలో వివాహం అవ్వడం కలిసొచ్చింది. అప్పటికే పెళ్లైన భామలకు ఇండస్ట్రీలో డిమాండ్ ఏర్పడటంతో? కీర్తి సురేష్ కి కూడా అవకాశాలు మెరుగు పడ్డాయి. మునుపటి కంటే కొత్త అవకాశాలు అందుకోవడంలో వేగం పుంజుకుంది. 2024 లో నాలుగు సినిమాలతో ప్రేక్షకుల మధ్యలోనే ఉంది. అటుపై ఏడాది రెండు సినిమాలతో అలరించింది. ఇదే సమయంలో బాలీవుడ్ ఎంట్రీ కూడా జరిగిపోయింది. అయితే డెబ్యూ అక్కడ ఆశించిన ఫలితాలు సాధించలేదు. అలాగని నటించిన సినిమాలన్నీ విజయం సాధించాయా? అంటే అదీ జరగలేదు. తన పాత్ర వరకూ న్యాయం చేసినా ఫైనల్ ఔట్ పుట్ ప్రేక్షకుల్ని నిరాశ పరిచింది. ఇందులో కీర్తి తప్పిందం ఎక్కడా కనిపించలేదు. తాజాగా అమ్మడి కిట్టీలో చాలా ప్రాజెక్ట్ లు కనిపిస్తున్నాయి. ప్రస్తుతం తమిళ్ లో -కన్నైవేడి- అనే చిత్రంలో నటిస్తోంది. మలయాళంలో -తొట్టమ్- అనే మరో చిత్రంలోనూ నటిస్తోంది. తెలుగులో -రౌడీ జనార్ధన- తోనూ బిజీగా ఉంది. ఇవి గాక వెంకటేష్ హీరోగా అనీల్ రావిపూడి దర్శకత్వంలో తెరకెక్కనున్న చిత్రంలోనూ ఈ భామనే హీరోయిన్ గా పరిశీలిస్తున్నారు. ఇంత వరకూ ఈ జోడీ వెండి తెరపై కనిపించలేదు. ఈ నేపథ్యంలో ఆజోడీపై ఆసక్తి నెలకొంది. అలాగే -మహేంద్రగిరి వానర-లోనూ అతిథి పాత్రలో నటిస్తోంది. తాజాగా కోలీవుడ్ లో మరో రెండు ప్రాజెక్ట్ లకు సైన్ చేసినట్లు సన్నిహిత వర్గాల నుంచి తెలిసింది. అలాగే హిందీలో కూడా ఓ సినిమాకు కమిట్ అయిందని ప్రచారం జరుగుతోంది. మాలీవుడ్ లో కూడా ఓ సీనియర్ స్టార్ కు జోడీగా నటిస్తుందని వార్తలొస్తున్నాయి. ఈ ప్రాజెక్ట్ లకు సంబంధించి అధికారికంగా విషయం వెల్లడి కావాల్సి ఉంది. సెకెండ్ ఇన్నింగ్స్ లో కీర్తి సురేష్ ఇంత బిజీ గా మారుతుందని తాను కూడా ఊహించి ఉండదు. అమ్మడికి వెంకటేష్ ప్రాజెక్ట్ కీలకమైంది. ఇందులో వెంకీకి జోడీగా సెట్ అయితే గనుక మిగతా సీనియర్ హీరోల సరసన ఛాన్సులు అందుకో వడానికి అవకాశం ఉంటుంది. ఇప్పటికే చిరంజీవి, రజనీకాంత్ లాంటి స్టార్స్ చిత్రాల్లో కీలక పాత్రల్లో నటించిన సంగతి తెలిసిందే.

# కామెడీ ట్రాక్‌లో హే బలవంత్..



ప్రేక్షకులను అలరిస్తే చాలు పెద్ద స్టార్ కాస్ట్ లేకపోయినా చిన్న సినిమాలు కూడా థియేటర్లలో రాణిస్తాయి. ఇటీవల 'లిటిల్ హార్ట్స్', 'రాజు వెడ్స్ రాంబాయి' విజయాలే దానికి నిదర్శనం. ఆ సినిమాలను విడుదల చేసిన బన్నీ వాస్, వంశీ నందిపాటి మరోసారి కలిసి సుహాస్ నటించిన 'హే బల్‌వంత్' చిత్రాన్ని తీసుకొచ్చారు. సీక్రెట్ బిజినెస్ కాన్సెప్ట్‌తో చేసిన ప్రమోషన్స్ ఈ సినిమాపై ఆసక్తిని పెంచాయి. కృష్ణ (సుహాస్) చిన్నప్పటి నుంచే తండ్రి బల్‌వంత్ (నరేష్) చేస్తున్న బిజినెస్ చేయాలని నిర్ణయించుకుంటాడు. కానీ ఆ వ్యాపారం ఏమిటో అతనికి తెలియదు. దాన్ని దాచేందుకు బలవంత్ అతడిని బోర్డింగ్ స్కూల్‌లో పెడతాడు. చదువు పూ-ర్తయ్యాక ఇంటికి వచ్చిన కృష్ణ, అనారోగ్యానికి గురైన తండ్రి స్థానంలో బిజినెస్ బాధ్యతలు తీసుకోవడానికి ఆఫీస్‌కు వెళ్తాడు. ఆ వ్యాపారాన్ని కళ్లారా చూసిన అతనికి పెద్ద షాక్ ఎదురవుతుంది. ఇంతకీ ఆ బిజినెస్ ఏమిటి? ఆ వ్యాపారం అతని ప్రేమ, తండ్రితో ఉన్న బంధాలపై ఎలాంటి ప్రభావం చూపిందనేదే కథ.నవ్విస్తూనే మనసులను హత్తుకునే కథ చెప్పాలనే ప్రయత్నం చేశాడు దర్శకుడు గోపి అచ్చర. ఈ ప్రయత్నం చాలా వరకు సక్సెస్ అయ్యింది. ఫస్ట్ హాఫ్‌లో సీక్రెట్ బిజినెస్ కామెడీ బాగా వర్క్ అవుతుంది. కృష్ణ బిజినెస్ ఐడియాలు, లవ్ ట్రాక్ సరదాగా సాగుతాయి. ఇంటర్వెల్‌కు ముందు వచ్చే ప్రకృతి వైద్యం ఎపిసోడ్ మంచి నవ్వులు పంచుతుంది. సుహాస్, సుదర్శన్, వెన్నెల కిశోర్ కలిసి చేసిన కామెడీ ట్రాక్ హైలెట్‌గా నిలుస్తుంది. ఇంటర్వెల్ ట్విస్ట్ కథపై ఆసక్తిని మరింత పెంచుతుంది. సీక్రెట్ బిజినెస్ నేపథ్యంతో సాగిన కథ సెకండ్ హాఫ్‌లో కిడ్నాప్ డ్రామా వైపు మళ్లుతుంది. ÷న్నెల కిశోర్ లవ్ ట్రాక్, అజయ్ ఘోష్ ఇంట్లో జరిగే సన్నివేశాలు వినోదాన్ని అందిస్తాయి. డెడ్ బాడీ చుట్టూ నడిచే ఎపిసోడ్ ఇంకా బెటర్ గా వుండాల్సింది. చివరి ఇరవై నిమిషాల్లో తండ్రి-కొడుకుల భావోద్వేగాన్ని బలంగా చూపించాలనే ప్రయత్నం ఆకట్టుకునేలా ఉంటుంది. సుహాస్ తనకు సూటయ్యే పాత్రలో మరోసారి మెప్పించాడు. కామెడీతో పాటు ఎమోషన్ సీన్స్‌లో కూడా ఆకట్టుకున్నాడు. శివానీ నాగారం మిత్ర పాత్రలో ఉత్సాహంగా కనిపించింది. నరేష్‌కు ఇచ్చిన ఎలివేషన్ సన్నివేశాలు వినోదంగా ఉంటాయి. సుదర్శన్ కామెడీ టైమింగ్ బాగా వర్క్ అయ్యింది. వెన్నెల కిశోర్, హర్ష వర్ధన్, అజయ్ ఘోష్ పాత్రలు కథకు వినోదాన్ని జోడించాయి. వివేక్ సాగర్ సంగీతంలో పాటలు అంతగా గుర్తుండకపోయినా బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ కొన్ని సన్నివేశాలకు బలం ఇచ్చింది. సినిమాటోగ్రఫీ డీసెంట్‌గా ఉంది. ఎడిటింగ్ పదునుగానే వుంది. కథకు తగ్గ నిర్మాణ విలువలు కనిపించాయి.

## హాల్ టికెట్లు వెంటనే జారీ చేయాలి

**- విద్యార్థుల భవిష్యత్తుతో ఆడుకోకండి: ఏబీవీపీ**



కరీంనగర్, ఫిబ్రవరి 20: ప్రైవేట్ మరియు కార్పొరేట్ జూనియర్ కళాశాలల యాజమాన్యాలు ఫీజుల పేరుతో ఇంటర్మీడియట్ విద్యార్థుల హాల్ టికెట్లు నిలిపివేయడం అన్యాయమని ఏబీవీపీ కరీంనగర్ జిల్లా కన్వీనర్ పూసల విష్ణు ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర ఇంటర్మీడియట్ విద్యా మండలి ఇటీవల ఇంటర్ పబ్లిక్ పరీక్షల హాల్ టికెట్లను విడుదల చేయగా, ఫిబ్రవరి 25/26 నుండి పరీక్షలు ప్రారంభం కానున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 10 లక్షల మంది విద్యార్థులు పరీక్షలకు సిద్ధమవుతున్న ఈ సమయంలో, కొందరు ప్రైవేట్, కార్పొరేట్ జూనియర్ కళాశాలలు ఫీజు ఆలస్యం, అదనపు ఫీజుల వసూళ్ల పేరుతో విద్యార్థుల హాల్ టికెట్లను ఇవ్వకుండా ఆపివేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఇంటర్ బోర్డు హాల్ టికెట్లను కళాశాలల లాగిన్‌లలో అందుబాటులో ఉంచినప్పటికీ, కొన్ని కళాశాలలు వాటిని విద్యార్థులకు అందజేయడం లేదని, ఫలితంగా వందలాది మంది విద్యార్థులు ఆందోళనలో ఉన్నారని తెలిపారు. సుమారు 300 మందికి పైగా విద్యార్థులు పరీక్షలు రాయలేని పరిస్థితి తలెత్తే అవకాశం ఉందని పేర్కొన్నారు. విద్యను వ్యాపారంగా మార్చి విద్యార్థులను బెదిరించడం, బ్లాక్‌మెయిల్ చేయడం తగదని ఆయన విమర్శించారు. ఫీజు ఆలస్యం పేరుతో హాల్ టికెట్లు ఆపడం కఠినంగా నిషేధించాలని, రాష్ట్ర ప్రభుత్వం మరియు ఇంటర్ బోర్డు తక్షణమే జోక్యం చేసుకుని ఇలాంటి కళాశాలలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అవసరమైతే లైసెన్సులు రద్దు చేయాలని సూచించారు. హాల్ టికెట్లు అందని విద్యార్థులకు ప్రత్యేక అవకాశం కల్పించి పరీక్షలు రాసేలా చర్యలు తీసుకోవాలని, భవిష్యత్తులో ఇలాంటి సమస్యలు పునరావృతం కాకుండా స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేయాలని కోరారు. విద్యార్థుల భవిష్యత్తుతో ఎవరూ ఆడుకోరాదని, సమస్యకు తక్షణ పరిష్కారం లభించకపోతే పెద్దఎత్తున ఆందోళనలు చేపడతామని ఏబీవీపీ హెచ్చరించింది.

## గంగుల కమలాకర్‌కు నా ప్రశ్నలకు సమాధానం చెప్పే దమ్ము లేదు: గుగ్గిళ్లపు రమేష్



కరీంనగర్, ఫిబ్రవరి 20: కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ తనపై చేసిన విమర్శలకు సమాధానం చెప్పే ధైర్యం లేకపోవడంతో అనుచరుల ద్వారా అసత్య ప్రచారాలు చేయిస్తున్నారని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, మాజీ డిప్యూటీ మేయర్ గుగ్గిళ్లపు రమేష్ ఆరోపించారు. శనివారం మీడియాకు విడుదల చేసిన ప్రకటనలో ఆయన మాట్లాడుతూ, తాను చేసిన విమర్శలకు కట్టుబడి ఉన్నానని, మాట్లాడిన భాషలో ఎక్కడా అన్‌పార్లమెంటరీ పదాలు ఉపయోగించలేదని తెలిపారు. తన ప్రశ్నలకు సమాధానం చెప్పలేక గంగుల కమలాకర్ ప్రత్యక్షంగా మీడియా ముందుకు రాకపోవడం ఆయన బలహీనతకు నిదర్శనమని వ్యాఖ్యానించారు. ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత తన ఇంటిపై దాడులు చేస్తానని చెప్పిన కమలాకర్ ఇప్పటివరకు అలాంటి చర్యలకు దిగలేదని పేర్కొన్నారు. ఇప్పటికైనా తాను ఒంటరిగానే తిరుగుతానని, అవసరమైతే ప్రత్యక్షంగా ఎదుర్కొనేందుకు సిద్ధమని సవాల్ విసిరారు. అసత్య ప్రచారాలు ఆపకపోతే గంగుల కమలాకర్ రాజకీయ జీవితానికి సంబంధించిన విషయాలను ఆధారాలతో బయటపెడతానని హెచ్చరించారు. తాను ఐదుసార్లు ప్రజా జీవితంలో గెలిచానని, భూమాఫియా, గుండాయిజం, రౌడీయిజానికి ప్రోత్సాహం ఇవ్వలేదని అన్నారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ కేంద్ర మంత్రి బండి సంజయ్ నాయకత్వంలో గంగుల కమలాకర్‌ను రాజకీయంగా ఎదుర్కొంటుందని తెలిపారు. గెలిచి చూపించాలని సవాల్ విసురుతూ, ప్రజాబలం కోల్పోయారని ఎద్దేవా చేశారు. ఈ ప్రకటనతో కరీంనగర్ రాజకీయ వర్గాల్లో మరోసారి మాటల యుద్ధం చెలరేగింది.

## ఉపాధి స్థితిగతులపై పిరియాడిక్ లేబర్ ఫోర్స్ సర్వే



వేములవాడ, ఫిబ్రవరి 20: జాతీయ గణాంక శాఖ ఆధ్వర్యంలో 2026 సంవత్సరానికి ప్రజల ఉపాధి స్థితిగతులను అంచనా వేయడానికి నిర్వహిస్తున్న పిరియాడిక్ లేబర్ ఫోర్స్ సర్వేలో భాగంగా రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలో సర్వే చేపట్టారు. కరీంనగర్ గణాంక శాఖ అధికారి గుర్రం శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో ఈ సర్వే నిర్వహించారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా పట్టణాలు, గ్రామాలను ఎంపిక చేసుకుని ప్రజల ఉపాధి పరిస్థితులపై సమగ్ర వివరాలు సేకరిస్తున్నట్లు ఆయన తెలిపారు. మొదట సాధారణ వివరాలు సేకరించిన అనంతరం ట్యాబ్ ద్వారా పట్టణంలోని కొన్ని కుటుంబాలను ఎంపిక చేసి, మూడు నెలలపాటు ప్రతి నెల ఒకసారి పూర్తి సర్వే నిర్వహించి ప్రత్యేక ట్యాబ్‌లో వివరాలు నమోదు చేయనున్నట్లు పేర్కొన్నారు. తొలి విడతలో కుటుంబ యజమాని పేరు, కుటుంబ సభ్యుల వివరాలు, వారి విద్యార్హతలు, చదువు మానేసిన స్థాయి, ఉన్నత విద్య, వృత్తి విద్యా కోర్సులు, ఉద్యోగం, స్వయం ఉపాధి వంటి అంశాలను నమోదు చేస్తున్నట్లు తెలిపారు. రోజువారీ కూలీ చేసే వారి వారంలో చేసిన పనులు, పని చేసిన గంటలు, పొందిన వేతనం వివరాలతో పాటు స్వయం ఉపాధి పొందుతున్న మహిళల ఆదాయ వివరాలను కూడా నమోదు చేస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో వేములవాడ మున్సిపల్ కమిషనర్ కె. సంపత్ కుమార్, మున్సిపల్ మేనేజర్ సంపత్ రెడ్డి, ఎమ్మార్వో జయంత్ కుమార్, ఎంపీడీవో బింగి కీర్తన, ఎంపీఎస్‌ఓ కురుకుంట్ల తిరుపతి, మున్సిపల్ బిల్ కలెక్టర్ జ్యోతి, శ్రీనివాస్, మున్సిపల్ మెప్మా సిబ్బంది, ఆర్పీ ఎదురుగట్ల లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజారోగ్య పర్యవేక్షణకు 'శుక్రవారం సభ' వేదిక

### కలెక్టర్ పమేలా సత్పతి




చొప్పదండి, ఫిబ్రవరి 21: శుక్రవారం సభల ద్వారా అంగన్వాడీ, వైద్య సిబ్బంది నుంచి నివేదికలు సేకరించి గ్రామాల ప్రజారోగ్యాన్ని క్రమం తప్పకుండా పర్యవేక్షిస్తున్నామని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి తెలిపారు. చొప్పదండి మండలం కాకుంట అంగన్వాడి కేంద్రం ఆవరణలో మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన శుక్రవారం సభలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తల్లి-పిల్లల ఆరోగ్యం, పోషణ మెరుగుదలకు శుక్రవారం సభలు కీలకంగా దోహదపడుతున్నాయని అన్నారు. పిల్లల ఆరోగ్యంపై ఏవైనా సందేహాలు ఉంటే శుక్రవారం సభలో ప్రభుత్వ వైద్యులను సంప్రదించాలని సూచించారు. ప్రతినెల అంగన్వాడి కేంద్రాలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల నుంచి గ్రామాల వారీగా ఆరోగ్య నివేదికలు సేకరించి పర్యవేక్షిస్తున్నామని తెలిపారు. బరువు తక్కువగా ఉన్న శిశువులను గుర్తించి వారి ఎదుగుదలకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని, అత్యల్ప బరువు ఉన్న చిన్నారులకు పోషణ పునరుద్ధరణ కేంద్రాల్లో చికిత్స అందించి సాధారణ బరువుకు తీసుకురావడానికి చర్యలు చేపడుతున్నామని చెప్పారు. ఈ క్రమంలో సభలో 95 శాతం మహిళలు ఆరోగ్య మహిళ వైద్య పరీక్షలను సద్వినియోగం చేసుకున్నారని, 245 మంది మహిళలకు రెండో దఫా స్క్రీనింగ్ పూర్తవడం సంతోషకరమని పేర్కొన్నారు. హెల్త్ క్యాంపులను ప్రజలు మరింతగా వినియోగించుకోవాలని కోరారు. మహిళా సర్పంచులు శుక్రవారం సభల నిర్వహణలో చూపుతున్న చొరవ అభినందనీయమని తెలిపారు. పదో తరగతి పరీక్షలు సమీపిస్తున్న నేపథ్యంలో విద్యార్థుల తల్లిదండ్రులు పరీక్షలు పూర్తయ్యే వరకు పిల్లలను క్రమం తప్పకుండా బడికి, ప్రత్యేక తరగతులకు పంపించాలని కలెక్టర్ సూచించారు. అనంతరం గర్భిణీలకు సీమంతాలు, శిశువులకు అన్నప్రాసన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, జిల్లా వైద్యాధికారి వెంకటరమణ, గ్రామ సర్పంచ్ పురం మాధవి, ఉపసర్పంచ్ వేముల శేఖర్, సీడీపీవో నర్సింగారాణి తదితరులు పాల్గొన్నారు.

## సైన్స్ మ్యూజియం పునరుద్ధరణ పనులు పరిశీలించిన జిల్లా కలెక్టర్



కరీంనగర్, ఫిబ్రవరి 21: జిల్లా కేంద్రంలోని పురాతన పాఠశాల పరిధిలో ఉన్న జిల్లా సైన్స్, ఆర్ట్ అండ్ క్రాఫ్ట్ మ్యూజియంలో జరుగుతున్న పునరుద్ధరణ పనులను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పరిశీలించారు. మ్యూజియంలో ఏర్పాటు చేయనున్న అటల్ టింకరింగ్ ల్యాబ్, రోబోటిక్ ల్యాబ్ గదులను పరిశీలించి సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. విద్యార్థులు రూపొందించిన ఆర్ట్ & క్రాఫ్ట్ ప్రదర్శనపై అభినందనలు తెలియజేసి, ప్రదర్శన మరింత ఆకర్షణీయంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. బిర్లా ప్లానిటోరియం నుంచి అందించిన ఇన్ఫినిటీ వెల్, డీఎన్‌ఏ మోడల్, బయాలజికల్ మోడల్స్, గ్లోబ్ మోడల్, మ్యాగ్నెటిక్ లైన్స్, వరల్డ్ క్లాక్, సోలార్ పవర్ వంటి ఎగ్జిబిట్‌లను పరిశీలించారు. ప్రతి ఎగ్జిబిట్‌కు సంబంధించిన పూర్తి వివరాలను స్పష్టంగా ప్రదర్శించాలని, విద్యార్థులు మ్యూజియాన్ని సందర్శించి విజ్ఞానాన్ని ఆర్జించే విధంగా తీర్చిదిద్దాలని సూచించారు. పెండింగ్‌లో ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేసి మ్యూజియంను పూర్తిస్థాయిలో అందుబాటులోకి తీసుకురావాలని సైన్స్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి జయపాల్ రెడ్డి, విద్యాశాఖ కోఆర్డినేటర్ మిల్కూరి శ్రీనివాస్ పాల్గొన్నారు.

## ఆవోప తపోభవన్ నిర్మాణానికి భూమి పూజ



కరీంనగర్, ఫిబ్రవరి 21: కరీంనగర్ పట్టణ ఆర్యవైశ్య ఆఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ (ఆవోప) ఆధ్వర్యంలో స్థానిక హౌసింగ్ బోర్డ్ కాలనీలో నిర్మించనున్న "ఆవోప తపోభవన్" మూడంతస్తుల భవనానికి శుక్రవారం ఉదయం భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. నిరుపేద ఆర్యవైశ్యులకు ఉపయోగపడే విధంగా సహృదయ దాతల సహాయ సహకారంతో ఈ భవనాన్ని నిర్మిస్తున్నట్లు పట్టణ ఆవోప అధ్యక్షుడు నలుమాసు సుదర్శన్ తెలిపారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర ఆవోప ముఖ్య సలహాదారు గంజి స్వరాజబాబు, ఆర్యవైశ్య వాసవి వృద్ధాశ్రమ వ్యవస్థాపక చైర్మన్ తోట లక్ష్మణరావు, జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు కన్న కృష్ణ, రాష్ట్ర ఆవోప ఉపాధ్యక్షులు సామ నారాయణ, వీవీ రామకృష్ణ, ఆవోప భవన్ ట్రస్ట్ అధ్యక్షుడు కట్కూరి సుధాకర్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అదే విధంగా 66వ డివిజన్ కార్పొరేటర్ వంగల పవన్, 57వ డివిజన్ కార్పొరేటర్ కొలిపాక రమ్య-శ్రీనివాస్, పట్టణ ఆవోప సలహాదారు ఉప్పుల రామేశం, జిల్లా ఆవోప ప్రధాన కార్యదర్శి అయిత ఈశ్వర్ ప్రసాద్ మాట్లాడుతూ పట్టణ ఆవోప నిర్వహిస్తున్న క్యాలెండర్ ఈవెంట్లు, సామాజిక సేవా కార్యక్రమాలు అభినందనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆవోప ఉపాధ్యక్షులు నలుమాచు చంద్రశేఖర్, గజవాడ శ్రీనివాస్, కోశాధికారి కట్కూరి చంద్రశేఖర్, అయిత యోగేంద్ర ప్రసాద్, పుల్లూరి రవీందర్, బీవీ ప్రవీణ్ కుమార్, ముస్త్యాల సతీష్ కుమార్, నలుమాసు శారద, నలుమాచు రాణి తదితరులు పాల్గొన్నారు.

## సమానత్వమే లక్ష్యం.. సామాజిక న్యాయమే మార్గం

**ప్రపంచ సామాజిక న్యాయ దినోత్సవం సందర్భంగా ప్రత్యేక సదస్సు**




ముగ్దుంపూర్ (కరీంనగర్), ఫిబ్రవరి 20: సమాజంలో నెలకొన్న అసమానతలను తొలగించి ప్రతి ఒక్కరికీ సమాన హక్కులు, అవకాశాలు కల్పించినప్పుడే నిజమైన సామాజిక న్యాయం సాధ్యమవుతుందని కరీంనగర్ జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ప్రతినిధులు పేర్కొన్నారు. ప్రపంచ సామాజిక న్యాయ దినోత్సవం సందర్భంగా జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి కె. రాణి ఆదేశాల మేరకు ముగ్దుంపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రత్యేక న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయవాది వి. కిరణ్ కుమార్ మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా నిరుద్యోగం, పేదరికం, లింగ వివక్ష, మానవ హక్కుల ఉల్లంఘనలను అరికట్టడమే ఈ దినోత్సవం యొక్క ప్రధాన ఉద్దేశమని వివరించారు. రాజ్యాంగం ప్రతిపాదించిన సమానత్వం, సామాజిక న్యాయం, సోదరభావం వంటి విలువలను ప్రతి పౌరుడు గౌరవించాలని విద్యార్థులకు సూచించారు. ప్యానెల్ అడ్వకేట్లు పెరుక రంగయ్య పటేల్, చిట్టి చంద్ర ప్రకాష్ రెడ్డి, రాచకొండ దేవేందర్ మాట్లాడుతూ బాల్య వివాహాల నిర్మూలన, బాల కార్మిక వ్యవస్థ రద్దు, చిన్నారులపై జరుగుతున్న అకృత్యాల నివారణలో చట్టం రక్షణ కవచంలా పనిచేస్తుందని తెలిపారు. విద్య, వైద్యం, ఉపాధి రంగాల్లో పేదరికం అడ్డంకిగా మారకూడదని, అణగారిన వర్గాలకు అండగా నిలవడం సమాజ బాధ్యత అని పేర్కొన్నారు. ఆర్థిక స్థోమత లేని వారు న్యాయం కోసం ఇబ్బంది పడకుండా జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ అందిస్తున్న ఉచిత న్యాయ సహాయాన్ని వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పెండోట జ్యోతి, డి. ప్రకాష్, పి. పద్మ, శ్రీనివాస్, నాగభూషణం, సిహెచ్. ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు. సామాజిక న్యాయంపై విద్యార్థులు అడిగిన సందేహాలకు న్యాయ నిపుణులు సమాధానాలు ఇచ్చారు.

# మధ్యాహ్న భోజనంపై కలెక్టర్ ఆకస్మిక తనిఖీలు

సిద్ధిపేట, ఫిబ్రవరి 20, 2026: కొమురవెల్లి మండలం మరిముస్యాల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించి మధ్యాహ్న భోజన ప్రక్రియను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. విద్యార్థులకు అందిస్తున్న అన్నం, గుడ్డు, బెండకాయ కూర, సాంబారు నాణ్యతను పరిశీలించిన కలెక్టర్, సాంబారు నాణ్యత సరిగా లేకపోవడంపై వంట సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పప్పు బదులుగా ఇతర పదార్థాలు ఉపయోగించి సాంబారు తయారు చేయడం సరైంది కాదని, పప్పు ఉడకబెట్టి నాణ్యతగా వండాలని హెచ్చరించారు. ఇష్టానుసారంగా వ్యవహరిస్తే సహించబోమని స్పష్టం చేశారు. విద్యార్థుల హాజరు ప్రకారం ఆహార పదార్థాలను సక్రమంగా వినియోగిస్తూ రుచికరంగా వండేలా చర్యలు తీసుకోవాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. విద్యార్థుల భోజనంలో ఎలాంటి కోత ఉండకూడదని, విధుల్లో అలసత్వం ప్రదర్శిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనంతరం మరిముస్యాల గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో కూడా మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. అక్కడ అన్నం, గుడ్డు, టమాటా కూరను తనిఖీ చేశారు. మెనూ ప్రకారం సాంబారు లేకపోవడంపై ప్రశ్నించగా వంట సిబ్బంది రాకపోవడంతో ఇతరులతో వంట చేయించామని, రోజువారీ మెనూ పాటిస్తున్నామని ప్రధానోపాధ్యాయుడు తెలిపారు. తదుపరి తనిఖీలో మెనూ పాటించకపోతే చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు.



పాఠశాల ప్రాంగణంలోని అంగన్వాడీ కేంద్రాన్ని కూడా పరిశీలించిన కలెక్టర్, పిల్లలకు బలవర్ధక ఆహారం అందించాలని, ఆకుకూరలను తప్పనిసరిగా వంటల్లో వినియోగించాలని సూచించారు. కిచెన్ గార్డెన్‌ను పరిశీలిస్తూ తోటకూర, మెంతికూర వంటి ఆకుకూరలను పండించి ప్రతిరోజూ కూరల్లో వినియోగించాలని ఆదేశించారు.

# మత్స్యావతారం.. శేషవాహన సేవ

## యాదగిరిగుట్టలో కొనసాగుతున్న నారసింహుడి బ్రహ్మోత్సవాలు

## ఈ నెల 26 వరకు అలంకార, వాహన సేవలు

యాదగిరిగుట్ట : యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో వార్షిక బ్రహ్మోత్సవాలు కనులపండుగగా జరుగుతున్నాయి. బ్రహ్మోత్సవాల్లో భాగంగా మూడో రోజు శుక్రవారం నుండి స్వామివారి అలంకార, వాహన సేవలు మొదలయ్యాయి. ఈ నెల 20 నుండి ఈ నెల 26 వరకు.. ఉదయం వేళల్లో స్వామివారి అలంకార సేవలు, రాత్రి వేళల్లో స్వామివారి వాహన సేవలు నిర్వహించనున్నారు. ఇక ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం ఉదయం స్వామివారిని మత్స్యావతార అలంకార సేవ, సాయంత్రం శేష వాహన సేవను ఆలయ అర్చకులు వైభవోపేతంగా నిర్వహించారు. బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం మొదలైన స్వామివారి అలంకార, వాహన సేవలు.. ఈ నెల 26 వరకు కొనసాగనున్నాయి. ప్రతిరోజు ఉదయం పలు అలంకారాల్లో, రాత్రి పలు రకాల వాహనాలపై స్వామివారిని ఊరేగించనున్నారు.



### మత్స్యావతారంలో నరసింహుడి విహారం

బ్రహ్మోత్సవాల్లో భాగంగా మూడవ రోజు శుక్రవారం ఉదయం 10 గంటలకు స్వామివారు లక్ష్మీసమేతుడై మత్స్యావతార అలంకారంలో ప్రధానాలయ మాడవీధుల్లో ఊరేగి భక్తులకు దర్శనమిచ్చారు. స్వామివారిని మత్స్యావతారంలో సర్వాంగ సుందరంగా అలంకరించారు. రకరకాల పూలు, వజ్ర వైఢూర్యాలు ధరించిన స్వామివారు ధగధగ మెరిసిపోయారు. యజ్ఞాచార్యుల ఆధ్వర్యంలో రుత్వికుల వేదపఠనాల నడుమ స్వామివారు విహరించి భక్తులను కనువిందు చేశారు. ఆలయ ప్రధానార్చకులు కాండూరి వెంకటాచార్యులు, సురేంద్రాచార్యుల అర్చకత్వంలో పారాయణికుల వేదపారాయణాలు, వేదపండితుల మూలమంత్ర, మూర్తి మంత్ర మంత్రోచ్చారణల మధ్య స్వామివారి మత్స్యావతార అలంకార సేవ నేత్రపర్వంగా సాగింది. మేళతాళాలు, మంగళ వాయిద్యాల హోరులో స్వామివారు మాడవీధుల్లో ఊరేగి భక్తులను కనువిందు చేశారు. అనంతరం తూర్పు రాజగోపురం ఎదుట ప్రత్యేక వేదికపై స్వామివారి సేవను అధిష్టింపజేసి మత్స్యావతార విశిష్టతను వివరించారు. సోమకాసురుడు అనే రాక్షసుడు బ్రహ్మదేవుడి నుండి వేదాలను అపహరించి సప్తసముద్రాల అడుగున దాగి ఉన్నప్పుడు.. లోకరక్షనార్థం శ్రీమహావిష్ణువు మత్స్యావతారం దాల్చి వేద పరిరక్షణ, శిష్ట పరిరక్షణ చేశాడని అర్చకులు భక్తులకు ప్రవచించారు.

### స్వర్ణ శేషవాహనంపై యాదగిరీశుడు

యాదగిరిగుట్ట వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం రాత్రి 7 గంటలకు స్వామివారిని స్వర్ణ శేష వాహనంపై విహరింపజేశారు. రాత్రి ఆలయంలో నిత్య ఆరాధనలు ముగిసిన అనంతరం.. లక్ష్మీనారసింహులను ప్రత్యేక అలంకారంలో చూడముచ్చటగా ముస్తాబు చేశారు. శేషవాహనంపై స్వామివారిని అధిష్టింపజేసి ప్రధానాలయ తిరువీధుల్లో ఊరేగించారు. ఆదిశేషుడిపై పవళించిన స్వామివారు.. సృష్టి నిర్వహణ ద్వారా కలిగే ఆనందాన్ని యోగనిద్రలో అనుభవిస్తూ సమస్త ప్రజలను సంరక్షించే తంతును అర్చకులు భక్తులకు వివరించారు. శేషవాహనంపై స్వామివారిని దర్శించుకున్న భక్తులు తరించారు.

### బహ్మోత్సవాలలో నేడు..

నరసింహుడి బ్రహ్మోత్సవాలలో భాగంగా నాలుగో రోజు శనివారం ఉదయం వటపత్రశాయి అలంకార సేవ, రాత్రి హంస వాహన సేవ నిర్వహించనున్నారు. స్వామివారు ఉదయం 9 గంటలకు వటపత్రశాయిగా దర్శనమిచ్చి, రాత్రి 7 గంటలకు హంస వాహనంపై ఊరేగనున్నారు.



# వైశ్య కార్పొరేటర్లకు ఆవోప ఆధ్వర్యంలో ఘన సన్మానం



కరీంనగర్, ఫిబ్రవరి 21: కరీంనగర్ పట్టణ ఆర్యవైశ్య ఆఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ (ఆవోప) ఆధ్వర్యంలో ఇటీవల మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో గెలుపొందిన ఆర్యవైశ్య కార్పొరేటర్లను ఘనంగా సన్మానించారు. పట్టణ ఆవోప అధ్యక్షుడు నలమాసు సుదర్శనం ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో 66వ డివిజన్ నుంచి ఎన్నికైన వంగల పవన్, 57వ డివిజన్ నుంచి ఎన్నికైన కొలిపాక రమ్య శ్రీనివాస్‌లను శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి శేష వస్త్రం, పూల మొక్కతో సత్కరించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్లు మాట్లాడుతూ సమాజ సేవలో ఎల్లప్పుడూ ముందుంటామని, కరీంనగర్ పట్టణ ఆవోప నిర్వహిస్తున్న సామాజిక సేవా కార్యక్రమాలకు తమ వంతు సహకారం అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆవోప ఉపాధ్యక్షులు నలుమాచు చంద్రశేఖర్, గజవాడ శ్రీనివాస్, కోశాధికారి కట్కూరి చంద్రశేఖర్, ముస్త్యాల సతీష్‌కుమార్, అయిత యోగేంద్ర ప్రసాద్, పుల్లూరి రవీందర్, బీవీ ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగులకు ఆర్థిక పునరావాస సహాయానికి ఇంటర్వ్యూలు



రాజన్న సిరిసిల్ల, ఫిబ్రవరి 20: దివ్యాంగుల ఆర్థిక పునరావాస సహాయ పథకం కింద జిల్లాలోని వివిధ మండలాల నుంచి దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఈ పథకం కింద జిల్లాకు 14 యూనిట్లు మంజూరు కాగా, ఒక్కో యూనిట్ విలువ రూ.50,000. ఈ యూనిట్లకు 100 శాతం రాయితీ వర్తించనుంది. జిల్లా వ్యాప్తంగా 38 మంది దివ్యాంగులు దరఖాస్తు చేసుకోగా, వారిలో 37 మంది శుక్రవారం జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం (ఐడీఓసీ)లో నిర్వహించిన ఇంటర్వ్యూలకు హాజరయ్యారు. ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ స్వయంగా ఇంటర్వ్యూలను నిర్వహించి అభ్యర్థుల సర్టిఫికెట్లు, అర్హతలను పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ ఇంటర్వ్యూలలో డీఆర్డీఓ గీత, డీడబ్ల్యూఓ లక్ష్మీరాజం, ఎస్సీ కార్పొరేషన్ అధికారి స్వప్న, ఏవో మెప్మా మీర్జా ఫసహత్ అలీ బేగ్ పాల్గొన్నారు.

# గ్రామ సమగ్ర అభివృద్ధిలో సర్పంచుల పాత్ర కీలకం



తిమ్మాపూర్, ఫిబ్రవరి 21: గ్రామ సమగ్ర అభివృద్ధిలో సర్పంచుల పాత్ర అత్యంత కీలకమని అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే పేర్కొన్నారు. తిమ్మాపూర్ మండలం రామకృష్ణ కాలనీలోని వాగేశ్వరి ఇంజనీరింగ్ కళాశాలలో నూతనంగా ఎన్నికైన సర్పంచులకు నిర్వహిస్తున్న ఐదు రోజుల శిక్షణ కార్యక్రమానికి ఆమె హాజరయ్యారు. చొప్పదండి, చిగురుమామిడి, గన్నేరువరం మండలాలకు చెందిన 50 మంది సర్పంచులకు ఈనెల 17 నుంచి 21వ తేదీ వరకు శిక్షణ అందిస్తున్నారు. ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ మాట్లాడుతూ సర్పంచులు పంచాయతీరాజ్ చట్టంపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ప్రభుత్వ పథకాల అమలు, గ్రామపంచాయతీ పనుల నిర్వహణ, గ్రామ అభివృద్ధి ప్రణాళికల రూపకల్పనపై సమగ్ర అవగాహన అవసరమని తెలిపారు. కుటుంబ సంక్షేమం, విద్య, ప్రజారోగ్యం, సామాజిక అభివృద్ధి వంటి అంశాలపై ఈ శిక్షణలో వివరణాత్మకంగా అవగాహన కల్పిస్తున్నామని చెప్పారు. ప్రతి సర్పంచ్ ఈ శిక్షణను సద్వినియోగం చేసుకుని తమ గ్రామాలను ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దుకోవాలని కోరారు. మారుతున్న కాలానికి అనుగుణంగా సాంకేతికతను వినియోగించుకోవడం, డిజిటల్ విధానాలపై అవగాహన పెంపొందించుకోవడం ద్వారా ప్రజా సౌకర్యాలను మెరుగుపరచవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి జగదీశ్వర్ మరియు సర్పంచులు పాల్గొన్నారు.

EDITED, PRINTED PUBLISHED AND OWNED BY YAMSANI SHIVA KUMAR, PRINTED AT SRI BALAJI PRINTING PRESS, H.NO : 4-4-85, KARIMNAGAR-504001 DISTRICT TELANGANA PUBLISHED AT H.NO:6-2-7A, HANMANWADA, JAGITYAL, VIL & MDL.DIST.KARIMNAGAR 506327 EDITOR : YAMSANI SHIVA KUMAR RNI NO: TELTEL/2014/55206, CELL NO: 79-89867251 Email: janathadaily@gmail.com